RNI No: TEL-TEL/2008/24268

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 19 | హైదరాబాద్, నవంబరు 07 శనివారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పెట్టుబడులు

హైదరాబాద్,నవంబర్ 05 ( ప్రజాపాలన ) : రాష్ట్రంలో పెట్టుబడులపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఉదయం 11:30 గంటల సమయంలో ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ చరిత్రలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రకటించినందుకు సంతోషంగా ఉందని కేటీఆర్ ట్వీట్ చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్(%ూాఔా%) రాష్ట్రంలో రూ. 20,761 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. తెలంగాణలో పలు ప్రాంతాల్లో డేటా కేంద్రాలను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్‌లో 2022లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. తన అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏషియా పసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు అమెజాన్ సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాదులో మూడు అవైలబిలిటీ జోన్లను ఏర్పాటు చేయనుంది. ప్రతి అవైలబిలిటీ జోన్లో అనేక డాటా సెంటర్ల ఏర్పాటు చేయనుంది.



**స్వాగతించిన మంత్రి కేటీఆర్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అమెజాన్ భారీ పెట్టుబడిని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంత భారీ పెట్టుబడి రావడం అంటే తెలంగాణ ప్రభుత్వ విధానాలకు ఉన్న ప్రాధాన్యత అర్థం అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పారదర్శక, వేగవంతమైన పరిపాలన విధానాల వల్లనే తెలంగాణకు భారీ పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ను తన దావోస్ పర్యటనలో కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ పెట్టుబడి తర్వాత తెలంగాణ డేటా సెంటర్ల పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా మారుతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా ఇప్పటికే అతిపెద్ద కార్యాలయాన్ని కలిగి ఉన్న అమెజాన్ సంస్థతో తెలంగాణ బంధం మరింత బలోపేతం అవుతుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## కొవిడ్ ఆర్థిక నష్టంపై నేడు కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్ ,నవంబర్ 05 ( ప్రజాపాలన ) : కరోనా మహమ్మారి కారణంగా తెలంగాణకు జరిగిన ఆర్థిక నష్టంపై ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సమీక్ష నిర్వహించనున్నారు. ప్రగతి భవన్‌లో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సమీక్ష జరుగనుంది. 2020-2021 బడ్జెట్‌పై మధ్యంతర సమీక్ష జరుపనున్నారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, సవరించాల్సిన అంశాలపై కూలంకషంగా చర్చించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థికశాఖ అధికారులు సమీక్షకు హాజరుకున్నారు. శనివారం సమీక్షలో వచ్చే అంచనాలపై ఆదివారం మంత్రులు, అన్నిశాఖల కార్యదర్శులతో సీఎం కేసీఆర్ సమావేమయ్యే అవకాశం ఉంది. అలాగే సాయంత్రం యాదాద్రి దేవాలయ నిర్మాణ పనుల్లో పురోగతిపై సైతం సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. సమావేశానికి వైటీడీఏ స్పెషల్ ఆఫీసర్, యాదాద్రి కలెక్టర్, రోడ్లు భవనాలశాఖ అధికారులు, ఆలయ ఈవో హాజరుకానున్నారు.



## హైదరాబాద్‌కు రూ.5 వేల కోట్లు ఇవ్వలేరా..?

### వరద సహాయం అతిపెద్ద కుంభకోణం

### న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం: ఉత్తమ్ కుమార్



హైదరాబాద్,నవంబర్ 05 (ప్రజాపాలన) :తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు అవసరం ఉందంటూ ఏఐసీసీ కార్యదర్శి, నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. మధుయాష్కి తనతో మాట్లాడారని, పీసీసీ మార్పుపై ఆయన ఎటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదని ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లో 60వేల కోట్లు ఖర్చు చేశామనడంపై ఆయన మాట్లాడుతూ.. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. ఇక్కడే మేము వ్యవసాయం చేశాం. కేసీఆర్ హైదరాబాద్‌లో 60వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎక్కడ చేశారో తెలియదు. వరదలు పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగాయి. వర్షాలకే నగరం సగం మునిగిందంటే ఇది టీఆర్ఎస్ పని తీరుకు నిదర్శనం. వరదల్లో వంద మంది చనిపోతే.. ఒక్కచోట కూడా పరామర్శించలేదు. 550 కోట్లు వరద బాధితులకు ఇస్తామన్నారు. రూ.2 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు హైదరాబాద్‌కు ఇవ్వలేరా..?. ప్రతీ కుటుంబానికి 50వేల రూపాయల పరిహారం ఇవ్వాలి. ప్రజల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామంటే ముఖ్యమంత్రి, సీఎస్ అపాయింట్ ఇవ్వడం లేదు. వరద సహాయాన్ని దోచుకుంటున్నారు. రూ.350కోట్లు నగదు ఎలా డ్రా చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎందుకు ఇవ్వడం లేదు. వరద సహాయం అతిపెద్ద కుంభకోణం. దోపిడీపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం. 3లక్షల 87వేల మంది లబ్దిదారుల జాబితా ఎందుకు ఇవ్వరు. సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. జరుగుతున్న దోపిడీని గవర్నర్‌కు ఫోన్‌లో వివరించాం. విచారణ జరిపించాలని కోరాం. కరోనా సమయంలో రూ.1,500 బ్యాంకు లో వేసిన ప్రభుత్వం.. ఇప్పుడు రూ.10వేలు క్యాష్ ఎట్లా ఇస్తారు. గ్రేటర్ ఎన్నికల కోసం ఇంతగా దిగజారాలా. పరిహారం దోపిడీపై వదిలేది లేదు. అధికారులను కోర్టుకు ఈడ్చుతాం అని అన్నారు.

## 'పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంచండి'




హైదరాబాద్ : పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంచాలని ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు స్పందనగా.. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తామని, డిసెంబరు 1 నుంచి 31 వరకు ఓటు నమోదు అవకాశం కల్పిస్తామని ఈసీ, కోర్టుకు తెలిపింది. ఈ మేరకు కొత్తగా మరో నోటిఫికేషన్ జారీచేస్తామని వెల్లడించింది. కాగా కరోనా వ్యాప్తి నేపథ్యంలో పట్టభద్రుల ఓటు నమోదు గడువును డిసెంబరు 7 వరకు గడువు పెంచాలంటూ న్యాయవాది రమేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో పట్టభద్రుల ఓటు నమోదు గడువు నేటితోనే ముగుస్తుందని ఈసీ కోర్టుకు తెలిపింది. చట్టప్రకారం నవంబరు 7లోపే ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. ఒకవేళ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొంది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మరోసారి అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించింది.

## భారత్- నేపాల్ మధ్య ప్రత్యేక అనుబంధం: కేపీ శర్మ ఓలి

ఖాట్మండు: భారత్‌తో తమకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాలు త్వరలోనే సమసిపోతాయని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి అన్నారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం కనుగొనగలమని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్‌లోని ఉత్తరాఖండ్‌లో భాగంగా వున్న లింపియాధుర, కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనంటూ కొన్ని నెలల క్రితం నేపాల్ మ్యాపులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా ప్రధాని కేపీ శర్మ ఓలి భారత్ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. అయితే గత కొన్నిరోజులుగా ఈ చిటపటలు కాస్త సద్దు మణిగాయి. గత ఏడు దశాబ్దాలుగా ఇరు దేశాల సైనిక చీఫ్‌లనూ పరస్పరం గౌరవించుకోవడమనే సంప్రదాయాన్ని కొనసాగించాలని నేపాల్ భావించగా, అందుకు భారత్ కూడా సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో భారత సైనిక దళాల ప్రధానాధికారి ఎంఎం నరవాణే నేపాల్‌కు బయల్దేరారు. **(మిగతా 2లో..)**



## రాబోయే మూడు రోజుల్లో తగ్గనున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ : రాగల మూడు రోజుల్లో తెలంగాణలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లాలోని బేలా మండలం శుక్రవారం ఉదయం 10.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, ఆసిఫాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కనీస ఉష్ణోగ్రతలు ఒకే స్థాయిలో ఉన్నాయి. హైదరాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రాబోయే రెండు, మూడు రోజుల్లో ఉష్ణోగ్రత తగ్గుతుందని హైదరాబాద్ వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. 'మేం ఉష్ణోగ్రతల్లో రెండు నుంచి మూడు డిగ్రీల తగ్గుదలను చూస్తున్నాం. ఇది మరో రెండు నుంచి మూడు రోజులు కొనసాగుతుంది' అని హైదరాబాద్‌లోని ఐఎండీ డైరెక్టర్ ఇన్‌చార్జి డాక్టర్ కే నాగరత్న పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధానంగా దిగువ స్థాయి ఈశాన్య గాలులు వీస్తున్నాయి. 'మధ్య, వాయువ్య భారతదేశంపై యాంటీ సైక్లోనిక్ సర్క్యులేషన్లు ఉన్నాయని,

**(మిగతా 6లో..)**



## పౌష్టికాహార కిట్ల పంపిణీ



వలిగొండ ప్రజాపాలన మండల పరిధిలోని నాతళ్లగూడెం గ్రామంలో ఇటీవల కరోనా బారిన పడ్డ బాధితులకు స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సౌజన్యంతో అందజేసిన పౌష్టికాహార కిట్లను టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోటే నర్సింహా ఉపసర్పంచ్ పొట్టోళ్ల పార్వతమ్మ మండల నాయకులు మోటే లింగస్వామి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



మధిర , నవంబర్ 6 ప్రజా పాలన మధిర మండలం మాటూరు , గ్రామంలో తెలంగాణ రాష్ట్ర, సీఎల్పీ లీడర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశానుసారం, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం , నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సూరం శెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చావా వేణు, బూత్ ఇన్చార్జిలు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ,మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు, దా రా బాలరాజు, విచ్చేసినారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఈనెల 11న, జరిగే, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక బిల్లుకు నిరసనగా, ట్రాక్టర్ ర్యాలీకి, మీరంతా సిద్ధం కావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు బిల్లుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టాలని, ఈ దేశాన్ని, నరేంద్ర మోడీ, కార్పొరేట్ శక్తులకు, దారాదత్తం చేస్తున్నారని, దీనివలన, పంట పండించిన రైతులు, రైతు కూలీలు, బడుగు బలహీన వర్గాల వారు, ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దీని ప్రజలందరూ గమనించాలని వారు కోరారు, అలాగే తెలంగాణ రాష్ట్రంలో,,రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ లో పెద్ద ఎత్తున యువత ఓట్ల చేర్పించాలని, ఆ ఓటు తో టిఆర్ఎస్ ప్రభుత్వానికి, బుద్ధి చెప్పి, నిరుద్యోగులకు ఉద్యోగాలు మరియు నిరుద్యోగ భృతిని, సాధించుకోవాలని, వారు కోరారు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో, టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను , ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో , గ్రామ శాఖ అధ్యక్షులు , ఎక్కిటిల, కృష్ణారావు, కోలా శంకర్రావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్, మేడిశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, కొంగల ప్రసాద్, మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు, పుట్టా పుల్లారావు, ఎర్ర బోలు, మాధవరావు, వారం శ్రీనివాస్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్

వలిగొండ ప్రజాపాలన మండల బీసీ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ గా బొబ్బిలి హరికృష్ణకు నియామక పత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్,బొబ్బిలి హరికృష్ణలు మాట్లాడుతూ టైగర్ ఆర్ కృష్ణన్న రాగా అరుణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ విద్యార్థుల సమస్యల పైన ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ ల మీద పోరాటం చేసి విద్యార్థులు రావాల్సిన ఫలాలను అందేలా కృషి చేస్తాను ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ఓవర్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొరకు విద్యార్థుల తరపున పోరాడుతా నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి అమలు చేయాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి మూడు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగులు తో హాస్టల్ లో మెస్ ఫీజ్ 1500 నుండి 2500 వరకు పెంచి విద్యార్థులను ఆదుకోవాలి కరుణవల్ల నష్టపోయినా కులవృత్తులకు కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటిద్వారా తక్షణమే రుణాలు కల్పించాలి విద్యా వైద్య రంగాలలో నూతన రిజర్వేషన్లు అమలు చేయాలి ఉద్యోగ పరిమితి 58 సంవత్సరాలు గానే ఉంచాలి పెంచితే పెద్దఎత్తున రాష్ట్రం మొత్తంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తాం చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అన్ని రంగాలలో ఎస్సీ ఎస్టీ బీసీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి కోరుతున్నాం. ఈ సమావేశంలో సామ్రాట్ ఏనుగుల మల్లేష్ భాస్కర్ గొలుసుల మధు వెంకటేష్ సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్ లో ఆర్చి , భూమి పూజ మంత్రి చేత ప్రారంభం



బాలాపూర్ : ప్రజాపాలనబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ 5 వ డివిజన్ కార్పొరేటర్ బొయపల్లి దీపిక శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయకహిల్స్ లో ఆర్చి నిర్మాణానికి భూమి పూజ, మరియు డివిజన్ కార్యాలయం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత మనం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాలనిలు ఎప్పుడు బావుండాలి అని చెప్పేవారు, కాలనీవాసులు అందరికీ డివిజన్ కార్యాలయం ఏర్పరుచుకున్న వారు కలిసికట్టుగా ముందుకు వస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. డెవలప్మెంట్ లో టిఆర్ఎస్ పార్టీ ప్రతి కాలనీ వాళ్లకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని సీఎం అవి సక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీ వాళ్ళ సమస్యలు ఏ సమస్యనే నా సొంతం సమస్యగా భావించి ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, కాలనీ వాసులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతికి దహనసంస్కారాలు నిర్వహించిన అశ్రమనిర్వాహకులు



బాలాపూర్ : ప్రజాపాలన : బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధ ఐనటువంటి చెవిటి ఎల్లయ్య వయస్సు 75సం,,లు ఈయన గత కొన్ని రోజులుగా ఆరోగ్యం క్షీణించి అనారోగ్యంతో శుక్రవారం నాడు ఉదయం చనిపోవడం జరిగింది. అయనకి ఎవరు కుటుంబ సభ్యులు లెరు అశ్రమం నిర్వహకులు గట్టుగిరి తలకోరివి పెట్టీ దహనసంస్కారములు నిర్వహించారు. వ్యవస్థాపకుడు మాట్లాడుతూ... మానవత హృదయుల దాత పోచంపల్లి నివాసులు రామిడి యాదిరెడ్డి గారు స్పందించి దహనసంస్కారముల నిమిత్తం రూ,,5000/-లను ఆర్థిక సహయంగా అందజేశారు. చెవిటి ఎల్లయ్య తాత ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ఆశ్రమం తరుపున మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నారు. ఆర్థిక సాయం చేసిన దాతలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## గంగాల శ్రీనివాసుకు ఘన నివాళి

వలిగొండ ప్రజాపాలన ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై అక్రమంగా దాడి చేసిన సందర్భముగా నిరసనగా రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు గంగాల శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి దాసరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య,మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్,మాటూరి శివకుమార్,వెంకటేష్,మైసోళ్ల మత్స్యగిరి,బందారపు రాములు,బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీల్లో నీటితో నిండిన డ్రైనేజ్ క్లియర్ కావస్తుంది



బాలాపూర్ : ప్రజాపాలన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టి ఎస్ ఆర్ కాలనీ,శ్రీ బాలాజీ నగర్, లో స్థానిక కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి గతంలో కురిసిన వర్షాలకు మీర్పేట్ లోని పెద్ద చెరువు తుమ్మల నుంచి వస్తున్న వరద నీరు డ్రైనేజీ లను పారిశుద్ధ కార్మికుల తో క్లియర్ చేపిస్తున్నారు కాలనీవాసులతో కార్పొరేటర్ పెద్ద చెరువు పైన ఉన్న కాలనీ వాళ్ళు ఎవ్వరికి తెలియకుండా తూము తెరవడం వల్ల నీళ్లు వస్తున్నాయని అది జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులు ఇప్పటికి దుర్వాసన నుండి విముక్తి చెందినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లెలగూడ లో బిజెపి ఉపాధ్యక్షులుగా కార్యదర్శులు నియామకం



బాలాపూర్ : ప్రజాపాలన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ బిజెపి మాజీ ఎంపిటిసి జగన్ సమక్షంలో బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన కే. రాకేష్, యువ మోర్చా కార్యదర్శులుగా జేజి భరత్, ఎం శేఖర్ లు నియమితులయ్యారు. మొర్చా ఉపాధ్యక్షులు, కార్యకర్తలు మాట్లాడుతూ.... బిజెపి పార్టీకి జిల్లెల్గుడా లో బలోపేతానికి ఎంతో కృషి చేస్తానని యూత్ వాళ్లకు మనస్ఫూర్తిగా ప్రమాణం చేశారు.

## ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( ప్రజాపాలన ) : 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని కౌన్సిలర్ ఆలూరి రాజ్యలక్ష్మి రమణ తెలిపారు. ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పమే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందని అన్నారు. మనసులో వచ్చిన ఆలోచనను ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దృష్టికి తెచ్చానని అన్నారు. టికెట్ కేటాయింపు దగ్గర నుండి కౌన్సిలర్ గా గెలుపొందే వరకు వెన్నుతట్టి ప్రోత్సహించారన్నారు. రాజకీయ అనుభవం లేకపోవడంతో ఎన్నో ఆటంకాలను ఎదురొడ్డి నిలిచి పోరాడే తత్వాన్ని, మార్గదర్శనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ కుమార్ ప్రోత్సాహం అనిర్వచనీయమని కొనియాడారు. వార్డు అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుటకు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మొదటిసారి ప్రత్యక్ష మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్ గా గెలవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. కౌన్సిలర్ గా గెలిచిన మొదటి దఫాలోనే వార్డు అభివృద్ధి పరుచుటకు సుమారు 30 లక్షల నిధులను ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ ల సహకారంతో మంజూరు చేయించుకోగలిగానని అన్నారు. వార్డు అభివృద్ధికి ఇంకా అవసరమైన నిధులను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నీటి సమస్య తీర్చుటకు 5 వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశామని వివరించారు. పీరంపల్లి యాదయ్య ఇంటి దగ్గర ఒకటి, చొప్పరి లక్ష్మి ఇంటి ముందు భాగంలో, బిఆర్ శేఖర్ ఇంటి దగ్గర, మాచన్ పల్లి హన్మంతు ఇంటి దగ్గర, వడ్డే పెంటయ్య ఇంటి దగ్గర వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రజల నీటి అవసరాలను తీర్చాను. శిథిలావస్థలో ఉన్న 5 ఇండ్లను పూర్తిగా తొలగించాను. విద్యుత్ అవసరాలు తీర్చడానికి 17 కొత్త విద్యుత్ స్థంభాలు, 5 స్థంభాలకు పీరంపల్లి యాదయ్య ఇంటి నుండి మాచన్ పల్లి హన్మంతు ఇంటి వరకు విద్యుత్ వైర్లను వేయించాను అన్నారు. వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు రోజు విడిచి రోజు పారిశుద్ధ్యం పనులు చేయిస్తున్నానని పేర్కొన్నారు. స్మశసానవాటిక నిర్మాణం పనులు కూడా త్వరలో పూర్తి కానున్నదని వివరించారు. వార్డులో 40 మందికి కరోన పరీక్షలు నిర్వహింపజేశాను అన్నారు. మా వార్డులో ఏ సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే వరకు అవిరళ కృషి చేస్తానన్నారు. అను నిత్యం వార్డు అంతా కలియ తిరిగి సమస్యలను గుర్తించి నా ద్వారా పరిష్కరింపదగినవి ఉంటే వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తాను అన్నారు. నన్ను ఆదరించి, కౌన్సిలర్ గా గెలిపించిన మా వార్డు ప్రజలకు సదా రుణపడి ఉంటానన్నారు.

## వలిగొండలో మరో ఇద్దరికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన మండలంలో మరో ఇద్దరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు స్థానిక వైద్యులు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మండలంలోని వలిగొండ,వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో 11 మందికి ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వారిని హోమ్ క్వారెంటైన్ చేసి వారికి కరోనా పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలపై తగు సూచనలు తెలిపారు.

## భారత్- నేపాల్ మధ్య ప్రత్యేక అనుబంధం: కేపీ శర్మ ఓలి

(మొదటి పేజీ తరువాయి)

మూడు రోజుల పాటు ఆయన అక్కడ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో నేపాల్ అధ్యక్షురాలు విద్యా దేవి భండారి, జనరల్ నరవాణేకు నేపాల్ సైనిక గౌరవ జనరల్గా గౌరవ పురస్కారం ప్రదానం చేశారు. ఖడ్గాన్ని కూడా బహూకరించారు. ఖాట్మండూలోని అధ్యక్ష భవనం శీతల్ నివాస్లో ప్రధాని ఓలి, భారత రాయబారి వినయ్ ఎం. క్వాత్రా సహా ఇరు దేశాల ఉన్నతాధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇక నేపాల్ పర్యటనలో భాగంగా జనరల్ నరవాణే శుక్రవారం ప్రధాని, రక్షణ మంత్రి కేపీ శర్మ ఓలితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రధానమంత్రి అధికారిక భవనంలో జరిగిన ఈ సమావేశంలో సుదీర్ఘకాలంగా భారత్తో ఉన్న ద్వైపాక్షిక బంధం గురించి ఓలీ ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు నేపాల్ ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. కాగా కాగా నవంబరు 4న సతీమణి వీణా నరవాణేతో కలిసి జనరల్ నరవాణే నేపాల్ చేరుకున్నారు. పుణ్యక్షేత్రాల సందర్భంతో పర్యటన ఆరంభించిన ఆయన తొలుత, రాజధానిలో గల కుమారి ఘర్కు వెళ్లి దేవీ కుమారి ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. ఆ తర్వాత బసంతాపూర్ దర్బార్ స్క్వేర్ను సందర్శించారు. పర్యటన సందర్భంగా.. ఎక్స్రే మెషీన్లు, రేడియోగ్రఫీ సిస్టంలు, ఐసీయూ వెంటిలేటర్లు, వీడియో ఎండోస్కోపీ యూనిట్లు తదితర వైద్య పరికరాలను నేపాల్ ఆర్మీ ఫీల్డ్ ఆస్పత్రులకు బహుమతిగా అందించారు.

## మీర్పేట్ మున్సిపల్ అభివృద్ధి కి తోడ్పడతా



బాలాపూర్ : ప్రజాపాలన: మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో పాలక సంస్థ సందలి సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజక వర్గం శాసన సభ్యురాలు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి సమక్షంలో నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్లు తెలిపిన సూచనలు, విజ్ఞప్తులు విని వాటికి సానుకూలంగా స్పందించి వాటిని నెరవేర్చే విధంగా మరియు పెండింగులో ఉన్నటువంటి పనులను పూర్తి చేయవసిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా అందరు కలిసి మీర్పేట్ నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపినారు. సభను ఉద్దేశించి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... అత్యధిక వర్షాల కారణంగా వచ్చిన వరదలలో కార్పోరేటర్లు, నగర పాలక సిబ్బంది ప్రతి ఒక్కరు సహాయక చర్యలలో పాల్గొని విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నందుకు ప్రతి ఒకరిని అభినందించారు. రూ. 7 కొట్లతో పెద్ద చెరువు సుందరీకరణకు పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని, చందన చెరువు ను సందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయలని మరియు జిల్లెలగూడ చెరువు కట్ట నుండి అల్మాస్ గూడ కమాన్ వరకు మరియు బాలాపూర్ చౌరస్తా నుండి బడంగ్ పేట్ కమాన్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని, రూ. 6 కోట్లతో నిర్మంచే మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యలయ భవనము వేగవంతంగా నిర్మాణం చేయాలని సూచించారు. ఈ సమావేశము నగర పాలక సంస్థ మేయర్ ముడావత్ దుర్గ దీప్ లాల్ చౌహాన్ అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పోరేటర్లు టిఆర్ఎస్ అధ్యక్షులు సిద్దులా లావణ్య బీరప్ప, బొక్క భూపాల్ రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, ముద్ద పవన్ కుమార్, బొక్క రాజేందర్రెడ్డి, వేముల నరసింహ్మా, గజ్జల రామ్ చందర్, విజయలక్ష్మి రాజు ముదిరాజ్, ప్రేమిల యాదగిరి ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, ఎడ్ల మల్లేష్, పెండ్యాల నరసింహ్మా, నీల రవి నాయక్, పసునూరి బిక్షపతి చారి, మోడల్ బాలకృష్ణ, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో- ఆప్షన్ మెంబర్స్, జటావత్ రవి నాయక్, స్నేహలత, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి. సుమన్ రావు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ యన్. కిష్టయ్య, మేనేజర్ వెంకట్ రెడ్డి, మీర్పేట్ సంస్థ సిబ్బంది అభిమానులు టిఆర్ఎస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ:మండలం సొసైటీ చైర్మన్ లేళ్ల. వెంకట రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, ప్రజా పాలన నవంబర్ 6 : మండల కేంద్రమైన జూలూరుపాడు ఎస్సీ కాలనీలో కరోనా మహమ్మారి కారణంగా 40 నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సొసైటీ చైర్మన్ వెంకట రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు అధైర్య పడవద్దని. ప్రభుత్వ వైద్యుల సూచనల మేరకు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు.'కరోనా వైరస్' ప్రపంచ దేశాలను కుదిపేస్తున్న వేళ.. అన్ని దేశాలు ఈ పేరు వింటేనే గజగజా వణికిపోతున్నాయి. వేలకు వేల మంది కరోనా దెబ్బకు ప్రాణాలు విడుస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో చాలా దేశాలు కరోనా వైరస్ బారి నుంచి తప్పించుకోవడానికి.. తమ ప్రజలను కాపాడడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి.కరోనా వైరస్'కు మందు ఇదిగో...!! అంటున్నారు. మందు కోసం ఉండాల్సిన పరిస్థితి కష్టకాలంలో అందరూ ధైర్యంగా ఉండాలి అని ఆయన అన్నారు.కరోనా వైరస్ భయాలతో అన్ని దేవాలయాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న అన్నదాన సమాజాలు మూతపడ్డాయి. వీటి ప్రభావం నిత్యం వీటిపై ఆధారపడి జీవించే నిరుపేదలు, యాచకులపై పడింది. రోజూ ఏదో ఒక గుడికో, అన్నదాన సమాజానికో వెళ్లి కడుపు నింపుకునే వీరంతా ప్రభుత్వ నిర్ణయంతో ఆకలితో అలమటిస్తున్నారు. దీంతో వీరిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి ఆపన్నహస్తం ఇవ్వాలని ఆయన కోరారు.కరోనా వైరస్ నిర్మూలనకు పూర్తి స్థాయి హెూమ్ కోరంటైన్ ఉన్న కుటుంబాలకు పూట గడవక ఇబ్బందులకు గురవుతున్న 40 నిరుపేద కుటుంబాలకు మండల సొసైటీ చైర్మన్ లేళ్ల.వెంకట్ రెడ్డి ఆపన్న హస్తం అందించారు. వారి సొంత ఖర్చులతో నిరుపేద, దళిత 40 కుటుంబాలకు 6 . క్వింటాళ్ల బియ్యం 40 కిలోల చికెన్ 40 డజన్ల కోడిగుడ్లు, వంట నూనె పండ్లు మసాలా దినుసులు ఆ పేద దళిత కుటుంబాలకు లేళ్ల వెంకట్ రెడ్డి చేతులతో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతిరోజు కరోనా వైరస్ పై ఇల్లు ఇల్లు తిరుగుతూ అవగాహన పెంచుతున్నారు. అందులో భాగంగానే నిరుపేద కుటుంబాలను గుర్తించి బియ్యం, పప్పు, నూనె



కూరగాయలు ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఎంపిపి లావుడియా సోనీ, జూలూరుపాడు గ్రామ సర్పంచ్ మల్కం .విక్రమ్ ,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నున్నా. రంగారావు ,మండల ఉపాధ్యక్షులు పోతురాజు. ,నాగరాజు, వెంగన్నపాలెం ఎంపిటిసి దుద్దుకూరి.మధుసూదన్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరావు ,మోదుగు రామకృష్ణ, యల్లంకి పుల్లయ్య, సర్పంచ్ లావుడియా కిషన్ లాల్, మాచిని సత్యం ,మంద సురేష్ ,ఎలకపల్లి నాని ,నారపోగు. చిన్న, నరసింహారావు ,పురస్త పురపు శ్రీను, మంద రమేష్ ,మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యవీర కే.సీ.ఆర్ కప్ తెప్పల పోటీలు

### రాష్ట్ర కన్వీనర్ గోలివాడ ప్రసన్నకుమార్



వెల్గటూర్, నవంబర్ 06 (ప్రజాపాలన) : మత్స్యవీర కే.సీ.ఆర్ కప్ 2020 తెప్పల పోటీలను నవంబర్ 21న ఉదయం 10 గంటలకు గోదావరిఖని ప్రాతంలో గల గోదావరి నదిలో నిర్వహించనున్నట్లు కే.సీ.ఆర్ కప్ టోర్నమెంట్ రాష్ట్ర కన్వీనర్ గోలివాడ ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనాలనే ఆసక్తి గల మత్స్యకారులు నవంబర్ 10లోపు తనను సంప్రదించి పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. కాగా ఈ పోటీలలో ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.25 వేలు , ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.15 వేలు తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.10 వేలు అందజేయనున్నట్లు వివరించారు. గత సంవత్సరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో దేశంలో మొట్టమొదటి సారిగా అద్భుతంగా మత్స్యకారులకు రాష్ట్ర స్థాయి తెప్పల పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ నిర్వాహకులను ప్రశంసించిన ట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంగా దేశానికి తెలిసేలా ఈ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనాలనే ఆసక్తి కలవారు ఈ నంబర్లు 9394327925, 9177798099, 8143498099 ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు నాగుల రాజయ్య, రమేష్, రమేష్, వాసంపల్లి సంతోష్ , గుమ్మల రాజయ్య, వెంకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల కార్యకర్తలపై అక్రమ కేసుల...? ఎండబెట్ల వరుణ్



సారంగాపూర్, నవంబర్ 06 (ప్రజపాలన):సారంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నాయకులపై అక్రమ కేసులను నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ దుర్మార్గపు ప్రభుత్వం బీజేపీ నాయకులను కార్యకర్తలపై అక్రమ కేసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కేసులు వేసిన బీజేపీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని ప్రజలకు బీజేపీ పార్టీ ఎల్లప్పుడు అండగా అందుబాటులో ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగరాజం కలాగిరి మధు చెరుకు గంగారెడ్డి సమల్ల ప్రసాద్ ఆనంతుల స్వామి బాధినేని శేఖర్ కంచర్ల నరేష్ మోదిగం మధు బొమ్మకంటి ప్రమోద్ బట్టపల్లి మల్లేష్ గుందారపు రాజేష గొల్లపెల్లి శ్రీనివాస్ కంపెల్లి శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వృధా కానివ్వం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన నవంబర్ 6 : అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు జరుగుతున్నాయి దీనిలో భాగంగా శుక్రవారంనాడు ఇప్టూఆఫీస్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా నాయకులు మాచర్ల సత్యం మాట్లాడుతూ భూమి భక్తి ఈ దేశ విముక్తి కోసం అనేక మంది నాయకులు తమ అమూల్యమైన ప్రాణాలర్పించారు అని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కంకణబద్ధులై కృషి చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి అన్నారు దేశంలో రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో ప్రజలందరూ ఏకతాటిపై కి వచ్చిఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దేశం లో ఉన్నటువంటి తాడిత పీడిత ప్రజల కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వాన అనేక ఉద్యమాలు నిర్వహించారనిఅన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి పెద్దబోయిన సతీష్ మాట్లాడుతూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఎందరో రాజ్యం చేత ఎన్కౌంటర్ కాబడ్డారు అని అన్నారు అనగారిన ప్రజల కోసం అడవిలో తుపాకీ బట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు ఎన్ కౌంటర్లలో కాట్రవల్లి అమరవీరులు .కామెడీ చంద్ర కృష్ణమూర్తి ఎల్లన్న ధర్మన్న కోటన్న రామచంద్రయ్య శ్రీపాద శ్రీహరి పగడాల వెంకన్న వీరే గాక అనేక మంది తమ అమూల్యమైన ప్రాణాలను ఎన్కౌంటర్ ద్వారా విడిచారనిఅన్నారు. అమరుల ఆశయసాధన కోసం ప్రతి కార్యకర్త కంకణబద్ధులై కొనసాగాలని అన్నారు అలా జరిగినప్పుడే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయి అని అన్నారు. అమరవీరులకు జోహార్ జోహార్ కొత్తగూడెం పట్టణ కమిటీ తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో %ాణుాజ%నాయకులు యన్ .సంజీవ్ .యం.చంద్రశేఖర్ .నవ్మయ్య.నర్సింవ్ .క్రిష్ట.చంద్రయ్య.సంధ్య.విరమ్మ తదితరులు పాల్గొనారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

### యువజన విభాగం అధ్యక్షులు బీడారి తిరుపతి



వెల్గటూర్, నవంబర్ 06 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలంలోని చెగ్యామ్, తాళ్ల కొత్తపేట తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి యువజన విభాగం గ్రామ స్థాయి సమావేశంలో వెల్గటూర్ మండల తె.రా.స యువజన విభాగం అధ్యక్షులు బీడారి తిరుపతి శుక్రవారం రోజు మాట్లాడుతూ యువ నాయకులు తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరవేయాలని ప్రజలకు వివరించి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు తెలియజేయాలని తిరుపతి యువతకు సూచించారు. అదే విధంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత యువతపై ఉందని ఆయన అన్నారు. పార్టీని బలోపేతం చేస్తూ రైతులతో సమన్వయ నవ్వుతూ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తే.రా.స పార్టీ యువజన విభాగం కోశాధికారి ఉపారపు సతీష్, సభ్యులు గొల్లపెల్లి రాజు గౌడ్,గాజుల భానేశ్, కోల చరణ్ గౌడ్,విద్యార్థి విభాగం చొప్పదండి సంతోష్,కునారపు నరేష్,కాళ్ళ శ్రవణ్,మండల నాయకులు రామిల్ల సనీల్,ద్యావనపెల్లి ఎల్లయ్య, ఉప సర్పంచ్, ధర్మజి సతీష్ పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ పత్రాలను అంద జేసిన జిల్లా కలెక్టర్ రవి గూగులోత్



బీరుపూర్, నవంబర్ 06 (ప్రజపాలన): బీరుపూర్ మండల్ తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ రవి గూగులోతు సందర్శించి కార్యాలయంలో ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నా వారికి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. తహశీల్దార్ నాగార్జున నుండి వివరాలు అడిగి తెలుసుకుని మీ సేవ సెంటర్ ఆపరేటర్లకు తహశీల్దార్ కు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న వైకుంఠ దామం పనితీరును తనిఖీ చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ఆర్ఐ శ్యామ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ మహోత్సవంలో డి.సాల్మాన్‌ని సత్కరించిన బలరాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన నవంబర్ 6 :సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలలో వివిధ హెూదాల్లో సంస్థ అభివృద్ధికి ఎంతో అంకిత భావంతో పాటు దక్షత గల అధికారిగా సుమారు 38 సంవత్సరాల పాటు పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుదీర్ఘ సర్వీస్ చేసిన డీజీఎం పర్సనల్ డి.సల్మాన్ సర్వీస్ ఎంతో అభినందనీయమని ఆయన మంచి సంగీత కళాకారుడు బహుముఖ ప్రజ్ఞాశాలి అని పర్సనల్ డిపార్ట్మెంట్ కు చెందిన ఎంతో వన్నె తెచ్చారని డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్. చంద్రశేఖర్ మరియు డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పి%డ%పి బలరాం కొనియాడారు. ఈ సందర్భంగా %జమీూా×% కార్పొరేట్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన పదవీ విరమణ మహెూత్సవంలో డి. సాల్మాన్ గారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో %జమీూా×% కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎం ఆర్ జి కె మూర్తి, జనరల్ సెక్రెటరీ పి .రాజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆర్. కేశవరావు కమిటీ సభ్యులు శ్రీమతి రేష్మ మరియు రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచి రాత్రి పగలు పనులు చేయాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 ( ప్రజాపాలన ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికల నిర్మాణపు పనులతో పాటు గ్రామంలో పరిశుభ్రత పారిశుద్ధ్య పనులను పరిశీలించానని జిల్లా కలెక్టర్ పౌసుమీ బసు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దేముల్ గోపాల్పూర్ గ్రామాలలో రైతు వేదిక తన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పనులను వేగవంతం చేయుటకు కూలీలను పెంచి రాత్రి పగలు పని చేయాలన్నారు. నిర్మాణపు పనులు విద్యుత్ పనులు చేపట్టి రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మురికి కాలువలు పరిశుభ్రం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సర్పంచ్ కు సెక్రెటరీ కి ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు ఇంకుడు గుంతలు మరుగుదొడ్లు ప్రకృతి వనాలు నర్స రీలు ఉపాధి కూలీలు ఉపాధి కల్పించుటకు వైకుంఠ ధామాలు డంపింగ్ యార్డు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ కృష్ణన్ డి పి ఓ రిజ్వానా డిప్యూటీ సీఈఓ ఎం పి డి ఓ సంబంధిత అధికారులు ఉన్నారు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి - ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల, నవంబర్ 06 (ప్రజపాలన): జగిత్యాల మండలం వెల్దుర్తి జాబితపూర్ గ్రామాలలో ఐకేపీ పిఏసిఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని కొందరు నేతలు రైతులను ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లాలో 65 రైస్ మిల్లులు తీసుకొచ్చామని సుమారు ఎనిమిది కోట్లతో గోదాములు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రైస్ మిల్లులకు 24 గంటలు కరెంటు ఇస్తున్న ప్రభుత్వమని గత కొనుగోళ్లతో జిల్లా రైతాంగానికి 800 కోట్లు అందించామని రైతు పక్షపాతి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగారాం గౌడ్ దామోదర్ రావు మహిపాల్ రెడ్డి సందీప్ రావు బాల ముకుందం ఆనందరావు బుర్ర ప్రవీణ్ జిల్లా యూత్ అధ్యక్షుడు దావా సురేష్ నాయకులు రాజగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఎన్నిక



వలిగొండ ప్రజాపాలన మండల బీసీ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ గా బొబ్బిలి హరికృష్ణకు నియామక పత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్,బొబ్బిలి హరికృష్ణలు మాట్లాడుతూ టైగర్ ఆర్ కృష్ణన్న రాగా అరుణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ విద్యార్థుల సమస్యల పైన ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ ల మీద పోరాటం చేసి విద్యార్థులు రావాల్సిన ఫలాలను అందేలా కృషి చేస్తాను ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ఓవర్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొరకు విద్యార్థుల తరపున పోరాడుతా నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి అమలు చేయాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి మూడు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగులు తో హాస్టల్ లో మెస్ ఫీజ్ 1500 నుండి 2500 వరకు పెంచి విద్యార్థులను ఆదుకోవాలి కరుణవల్ల నష్టపోయినా కులవృత్తులకు కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటిద్వారా తక్షణమే రుణాలు కల్పించాలి విద్యా వైద్య రంగాలలో నూతన రిజర్వేషన్లు అమలు చేయాలి ఉద్యోగ పరిమితి 58 సంవత్సరాలు గానే ఉంచాలి పెంచితే పెద్దఎత్తున రాష్ట్రం మొత్తంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తాం చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అన్ని రంగాలలో ఎస్సీ ఎస్టీ బీసీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి కోరుతున్నాం. ఈ సమావేశంలో సామ్రాట్ ఏనుగుల మల్లేష్ భాస్కర్ గొలుసుల మధు వెంకటేష్ సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంఫ్ ట్రాన్సక్షన్స్ అవగాహన సదస్సు

జగిత్యాల, నవంబర్ 06 (ప్రజపాలన): జగిత్యాల పట్టణం పరిధిలోని వీధి వ్యాపారులకు మెప్మా ఆధ్వర్యంలో ఋణ మేళా స్వచ్ఛ సర్వేక్షణ పైన మరియు డిజిటల్ ట్రాన్సక్షన్ పైన అవగాహన మరియు హెల్త్ క్యాంపు నిర్వహణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మారుతి ప్రసాద్ సునీత టీఎంసీ రజిత వివిధ బ్యాంకుల మేనేజర్లు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 7, నవంబరు 2020


# అన్నదాతలకు 'మద్దతు' జాతి హితం

స్వేచ్ఛా మార్కెట్‌ను విస్తృతం చేస్తూ మోడీ సర్కారు తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాల ఫలితంగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి) అంశం బాగా ప్రచారంలోకొచ్చింది. అప్పుడప్పుడు, అదీ పంటలు మార్కెట్‌కొచ్చే తరుణంలో ఎంఎస్‌పి చర్చల్లోకి రావడం...తదుపరి సీజన్‌లో గుర్తు చేసుకోవడం...ప్రధాన మీడియాకు, రైతుయేతర సమాజానికి పరిపాటైంది. కాని వ్యవసాయ చట్టాలచ్చాక ఎంఎస్‌పి పై ప్రధాని లేవనెత్తిన విషయాలపై కార్పొరేట్ మీడియా అమిత ప్రచారం లంకించుకుంది. రైతులు తమ పంటలను ఎక్కడైనా అమ్ముకోడానికి స్వేచ్ఛ కల్పించినప్పటికీ ఎంఎస్‌పి ఉండి తీరుతుందనేది మోడీ సహా బిజెపి ప్రభుత్వ పెద్దల 'హామీ'. సదరు హామీని నమ్మేదెలా? 2014 ఎన్నికల్లో బిజెపి ఎత్తుకున్న ప్రధాన నినాదం రైతులకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల అమలు. అందులో అతి ముఖ్యమైనది పంట పండించడానికి రైతులు పెట్టే ఖర్చుపై 50 శాతం కలిపి ఎంఎస్‌పి ప్రకటించడం. ఈ హామీని ఆరున్నరేళ్లలో బిజెపి సర్కారు తుంగలో తొక్కింది. పైగా సుప్రీంకోర్టుకు సర్కారు స్వయంగా స్వామినాథన్ కమిటీ సిఫారసును అమలు చేయలేమని అఫిడవిట్ ఇచ్చింది. ఇంకో వైపు పంట పండించేందుకు రైతులు పెట్టే ఖర్చులో కొంత భాగాన్నే పరిగణన లోకి తీసుకొని, దానిపై 50 శాతం కలిపి, ఇదిగో స్వామి నాథన్ సిఫారసు అమలు చేసేశామని కొంత కాలం రైతులను భ్రమింపజేసే ప్రయత్నం చేసింది. మొత్తం పంట పండించడానికి అయ్యే వ్యయం (సి2) గణన లోనే తిమ్మిని బమ్మిని చేయబోయిన కేంద్రం ఇప్పుడు ఎంఎస్‌పి ఉంటుందని ఇచ్చే హామీకి ఎంత మాత్రం విలువ లేదు. వైద్యం, విద్య కార్పొరేటీకరణ జరిగాక గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సి), ప్రభుత్వ పాఠశాలలు పేరుకే ఉన్నాయన్నది అనుభవం. అలాగే ప్రభుత్వ ప్రోద్బలంతో వ్యవసాయ చట్టాల ద్వారా సాగు కార్పొరేటీకరణ జరిగాక ఎంఎస్‌పి, దాన్ని అమలు చేసే మార్కెట్ యార్డులు (ఎఎంసి) కూడా పిహెచ్‌సి బదులమాదిరే తయారవుతాయి.

**హరిత విప్లవం వెలుగు**

ఒక వ్యాపారి తయారు చేసిన వస్తువు ధరకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనప్పుడు, రైతులు ఉత్పత్తి చేసిన పంటల ఎంఎస్‌పి కి సర్కారు ఎందుకు పూచీ పడాలి అని ప్రశ్నిస్తున్నారు కొంత మంది కార్పొరేట్ అనుకూల మేధావులు. వ్యాపారుల మాదిరిగానే రైతు తాను పండించిన పంటకు తానే ధర నిర్ణయించుకునే స్వేచ్ఛ వ్యవసాయ చట్టాల ద్వారా దఖలు పడుతుంటే ఇంకా ఎంఎస్‌పి అవసరమేంటని కుహనా సంస్కరణ వాదులు వాదిస్తున్నారు. ఎంఎస్‌పి అనేది రైతులకు ప్రభుత్వాలిచ్చే భిక్ష కాదు. అదొక సామాజిక బాధ్యత అని, జాతి మనుగడకు అదే కీలకమని రైతులు, ప్రతిపక్షాలే కాదు, ఎంఎస్‌పి విధానం తెచ్చిన కొన్ని దశాబ్దాల క్రితం ప్రభుత్వాలే నొక్కి చెప్పాయి. ఎంఎస్‌పి ప్రకటనే కాదు దాని అమలుకు మద్దతు ధరల అమలు పథకం (పిఎస్‌ఎస్) వచ్చింది. పెద్ద వ్యవస్థ నెలకొల్పబడింది. ఆహార ధాన్యాల దిగుబడులపై ఆధారపడ్డ పరిస్థితుల్లో, వరుస క్షామాలు పీల్చి పిప్పి చేస్తున్న తరుణంలో హరిత విప్లవం వచ్చింది. హరిత విప్లవం జయప్రదానికి పిఎస్‌ఎస్ ఇరుసుగా పని చేసింది. ఎంఎస్‌పి లక్ష్యం దేశ అవసరాలకు తగ్గట్టు వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు. అది సార్థకం కావాలంటే రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కల్పన, స్థిరమైన ధరల అమలు కొనసాగాలి. రైతులు సాగులో విరివిగా పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలి. భూమి, నీరు వాడకం క్రమబద్ధీకరణ (రేషన్ బ్యాలెన్స్) చేయాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పాదకాలు అందుబాటు లోకి రావాలి. అలాగే వినియోగదారులకు అవసరమైన ఆహార ధాన్యాలను సరసమైన తక్కువ ధరలకు అందించాలి. ఈ లక్ష్యాలన్నీ జాతి ప్రయోజనాల కోసమని ఎంఎస్‌పి-పిఎస్‌ఎస్ ఉద్దేశాల్లో చెప్పబడ్డాయి. ఆ ఉద్దేశాలను మరింత పరిపుష్టం చేసేందుకు కేరళ వామపక్ష ప్రభుత్వం కేంద్ర ఎంఎస్‌పి పరిధిలో లేని 16 రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలకు ఎంఎస్‌పి ప్రకటించి ఆదర్శంగా నిలిచింది.

**పిడిఎస్ ప్రశ్నార్థకం**

కేంద్రం 25 పంటలకే ఎంఎస్‌పి ని ఖరీఫ్, రబీలకు ప్రకటిస్తోంది. వ్యవసాయ పంటల ఉత్పత్తి, ధరల కమిషన్ (సిఎసిపి) పంట పండించేందుకు రైతులు చేసే ముఖ్యమైన ఖర్చులను మదింపు చేసి 22 పంటలకు ఎంఎస్‌పి ని ప్రకటిస్తోంది. కొబ్బరి, చెరకు, ఆముదాలకు వేరే డిపార్టుమెంట్లు ఎంఎస్‌పి ని నిర్ణయిస్తున్నాయి. సి2 వ్యయాన్ని సిఎసిపి అంచనా వేసినప్పటికీ దాన్ని పరిగణన లోకి తీసుకోవట్లేదు. సిఎసిపి చేసిన సిఫారసులపై అంతిమ నిర్ణయం కేంద్ర క్యాబినెట్ దే. ఎంఎస్‌పి ని ప్రకటించడమే కాదు పంటల సేకరణకు ఎఫ్‌సిఐ, సిసిఐ, జెసిఐ, సిడబ్ల్యుసి, నాఫెడ్, సిసిఎఫ్, ఎస్‌ఎఫ్‌ఎసి సంస్థలను కేంద్రం నెలకొల్పింది. రాష్ట్ర ప్రభుత్వాలూ పంటల సేకరణకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, మార్క్ ఫెడ్ వంటి ఏజెన్సీలను నియమించుకుంటున్నాయి. పిడిఎస్ కు అవసరమైన ఆహార ధాన్యాల సేకరణకు కేంద్ర సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఆయా సంస్థలు నిధులు సమకూర్చుకొని, ప్రభుత్వ సహాయంతో రైతుల నుంచి ఎంఎస్‌పిపై పంటలను కొనుగోలు చేస్తున్నాయి. ఇంతా చేస్తే రైతులు పండించే పంటలో 25 శాతాన్నే ఎంఎస్‌పి పై కొంటున్నాయి. ప్రత్యేక పరిస్థితులు వస్తే ఆ పరిమితి గరిష్టంగా 30 శాతం. తతిమ్మా 70-75 శాతాన్ని రైతులు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సిందే.

**ఆర్థిక వ్యవస్థ మనగలగాలంటే...**

ప్రభుత్వం పలు సేకరణ సంస్థలను నెలకొల్పింది రైతులకు ఎంఎస్‌పి ఇవ్వడానికే కాదు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) సహా పలు ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ఆహార ధాన్యాల సేకరణ కోసం. దీనిలో ప్రజల ఆహార భద్రత ఇమిడి ఉంది. ఇప్పటికే ఎఫ్‌సిఐ నేరుగా ధాన్యం సేకరణకు స్వస్తి పలికింది. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాలకు ఆహార భద్రత అమలుకు నిర్ణయించిన కోటాను వాటినే సేకరించుకోమంది. అవసరమైన నిధులిస్తోంది. ప్రకృతి విపత్తులు, కరోనా మహమ్మారుల వంటి ఆపత్కాలాలల్లో ఆహార సరఫరా కోసం బఫర్ స్టాక్స్ కోసం ఎఫ్‌సిఐ కి తీసుకుంటోంది. అవే ఏడు కోట్ల టన్నులు గోదాముల్లో మూలుగుతున్నాయి. ఆహార ధాన్యాలను కాకుండా నగదు రూపంలో డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) చేస్తామంటోంది మోడీ సర్కారు. అంటే ఇప్పుడు పని చేసినట్లుగా కూడా ఎఫ్‌సిఐ, ఇతర సంస్థలు పని చేయవు. రైతులకు ఎంఎస్‌పి ఉండదు. ఆ ఉద్దేశంతోనే రైతులకు స్వేచ్ఛా మార్కెట్ అంటోంది బిజెపి ప్రభుత్వం. మనది వ్యవసాయక దేశం. 192 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంది. అందులో 120 మిలియన్ హెక్టార్లలో ఆహార ధాన్యాలు పండుతున్నాయి. సగటున 270 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. 130 కోట్ల జనాభాలో 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారు. రమారమి 20 కోట్ల మంది రైతులున్నారు. దేశ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 17 శాతం. కరోనా సమయంలో అన్ని రంగాల వృద్ధి పడిపోయినా వ్యవసాయ వృద్ధి కొంతైనా బాగుందంటే అది రైతన్నల కష్టం. వ్యవసాయ సంక్షోభం, ఆర్థిక మాంద్యం, కరోనా ఉపద్రవం కట్టకట్టుకొని రైతులపై దాడి చేస్తున్నాయి. ఏడాదికి పది వేల మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎంఎస్‌పి లక్ష్యాల్లో వివరించినట్లు ప్రజల ఆహార భద్రత, వినియోగదారులకు అందుబాటులో ఆహార ధాన్యాల ధరలు, ప్రజల జీవనోపాధి, పారిశ్రామికోత్పత్తి, మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ మనగలగాలంటే రైతులకు ఎంఎస్‌పి ఇవ్వాలి. అదే జాతి హితం.

# స్వాతంత్ర సమర యోధుడు, గొప్ప వక్త బిపిన్ చంద్రపాల్

**(నేడు స్వాతంత్ర్య పోరాట యోధుడు బిపిన్ చంద్ర పాల్ జయంతి సందర్భంగా)**

బిపిన్ చంద్ర పాల్ నవంబరు 7, 1858 న జన్మించాడు. సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, లాల్ బాల్ పాల్ త్రయంలో మూడవ వాడు. 1905 లో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా పోరాడాడు. జాతీయోద్యమ పత్రిక వందేహో మాతరంను మొదలు పెట్టాడు. ఆ పత్రికలో అరబిందో వ్రాసిన వ్యాసానికి సంబంధించిన కేసులో వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వనందున ఆరు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తెలుగువారితో సహా ఎందరో భారతీయులను స్వాతంత్ర్య సమరమందు ఉత్తేజితులను చేసాడు. ఆ పై గాంధీ సారథ్యాన్ని, ఆయన సిద్ధాంతాలను, ముఖ్యంగా ఖిలాఫత్ వంటి పోరాటాలలో ఆధ్యాత్మికత, మతము, స్వాతంత్ర్య పోరాటములకు ముడి పెట్టడాన్ని వ్యతిరేకించాడు. బ్రహ్మ సమాజంలో సభ్యుడైన పాల్ ఒక వితంతువును వివాహమాడాడు. బిపిన్ చంద్రపాల్ 7-11-1858వ సంవత్సరంలో నాటి బెంగాల్‌లోని (నేటి బంగ్లాదేశ్) సిల్హట్‌లో జన్మించారు. బ్రహ్మసమాజంలో చేరి ఆ సిద్ధాంతాలను ప్రచారం చేశారు. ప్రజలను ఉత్తేజపరిచే ఉపన్యాసకుడిగా పేరొందారు. వందేమాతరం ఉద్యమ వ్యాప్తిలో భాగంగా రాజమండ్రిలో ఈయన ప్రసంగించిన ప్రాంతాన్ని 'పాల్ చౌక్' అని పిలుస్తున్నారు. మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాల ఈయన ఉపన్యాసాల ప్రభావంతోనే ఏర్పాటు చేయబడిందట. ట్రిబ్యూన్, న్యూ ఇండియా, వందేమాతరం మొదలైన పత్రికల్లో ఈయన రచనలు ఎన్నో ప్రచురింపబడినాయి. గాంధీజీతో విభేదించిన కారణంగా ఈయనకు తగిన గుర్తింపు రాలేదంటారు. ఆనాటి రాజకీయాల్లో ప్రధాన పాత్రధారులైన లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ అనే నాయక త్రయాన్ని 'లాల్, బాల్, పాల్' అని సగౌరవంగా పిలిచేవారు. వీరు మే 20 1932 న మరణించారు. ప్రతి ఒక్కరు వీరిని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు పోవాలి. వారి జయంతి ని జరుపుకుని వారి సేవలను స్మరించుకుందాం.



**వారి రచనలు చదివి దేశ సేవకి పునరంకిత మవుదాం**
**రావుల రాజేశం,**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**
**తెలంగాణ రాష్ట్రం. 984881142**

# క్యాన్సర్ వ్యాధి ప్రమాదకరం - ప్రాణాంతకం

**(నేడు 'జాతీయ క్యాన్సర్ అనగాహనా దినం" సందర్భంగా)**

శరీరంలోన ఏదైన ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరగడం మరియు ఇతర కణజాలానికి వ్యాపించడం వల్ల గడ్డలు ఏర్పడే అనారోగ్య స్థితిని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారు. అతి ప్రమాదకర ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి పూర్తి చికిత్స నేటికీ లేదు. క్యాన్సర్ రాకుండా నివారణ చర్యలు మరియు తొలి దశలో గుర్తించుట వల్ల చికిత్సతో నయం చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మానవాళికి క్యాన్సర్ వ్యాధి పట్ల కనీస అవగాహన, రాకుండా ఉండానికి తీసుకోవలసిన నివారణ చర్యలు, తొలి దశలో గుర్తించే పద్దతులు లాంటి మౌళిక అంశాలను వివరించే సదుద్దేశంతో ప్రతియేటా 07 నవంబర్ రోజున "జాతీయ క్యాన్సర్ అవగాహన దినాన్ని" 2014 నుండి పాటించడం జరుగుతోంది. క్యాన్సర్ చికిత్సలో వినియోగపడే రేడియోషన్ థెరపీకి కారణమైన రేడియం మరియు పొలోనియం రేడియోధార్మిక మూలకాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రజ్ఞురాలు నోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ మేరీ క్యూరీ జన్మ దినం 07 నవంబర్‌కు గుర్తుగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భాన్ని వినియోగించుకుంటారు. క్యాన్సర్‌లలో 100కు పైగా రకాలు ఉంటాయి. వీటిలో రొమ్ము, ఊపిరితిత్తులు, నోటి, చర్మ, గర్భాశయ, పాంక్రియాస్, ప్రోస్టేట్, ఎముకలు లాంటి అవయవాలకు క్యాన్సర్ వస్తుంది. క్యాన్సర్‌లలో కార్సినోమా (చర్మ, రొమ్ము, ప్యాంక్రియాస్, ఇతర గ్రంధులకు), సర్కోమా (రక్తనాళాలు, ఎముకలు, కార్టిలేజ్, కొవ్వు, కండరాలకు), మెలనోమా (చర్మ పిగ్మెంట్ కణాలు), లింఫోమా (లింఫోసైట్స్) మరియు ల్యుకేమియా (రక్తం) వర్గాలు ఉన్నాయి. పలు రకాల క్యాన్సర్లలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అతి ప్రమాదకరమైందిగా గుర్తించబడింది. మన దేశంలో ప్రతి రోజు 1300 మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు మరణిస్తున్నారని తేలింది. ఇండియాలో పురుషులకు ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్‌లు ప్రాణాంతకంగా మారాయి.



ప్రపంచవ్యాప్తంగా అసంక్రమిత వ్యాధులతో 71 శాతం మరణాలు నమోదు అవుతున్నాయి. ఇండియాలో అసంక్రమిత వ్యాధులతో 63 శాతం మరణాలు జరుగుతుండగా, 9 శాతం మంది క్యాన్సర్ వ్యాధులతో చనిపోతున్నారు. 1975లో ప్రారంభించిన జాతీయ క్యాన్సర్ నియంత్రణ ప్రోగ్రామ్ (నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ ప్రోగ్రామ్) ద్వారా క్యాన్సర్‌కు వైద్య సదుపాయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పడం, 1984-85 నుంచి నివారణ చర్యలు మరియు తొలి దశలో గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఐర్లాండ్, యూఎస్ లాంటి దేశాలలో క్యాన్సర్ బారిన పడిన వ్యాధిగ్రస్థుల శాతం ఎక్కువగా ఉంది. ప్రపంచ క్యాన్సర్ రోగుల్లో 8.17 శాతం వ్యాధిగ్రస్థులు ఇండియాలోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. భారత్‌లో 2.25 మిలియన్ల క్యాన్సర్ రోగులు ఉండగా, ప్రతియేటా 1.1 మిలియన్ల క్యాన్సర్ కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. వీటిలో దాదాపు 66 శాతం కేసులు క్యాన్సర్ ముదిరిన తరువాతనే బయట పడడంతో వ్యాధిగ్రస్థుడి ప్రాణం కాపాడడం కష్టం అవుతున్నది. ఇండియాలో ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ క్యాన్సర్‌తో మరణించడం విచారకరం. భారతీయుల్లో ప్రతి పది మందిలో ఒకరికి తమ జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒకరు క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని అంచనా. 2018లో దేశవ్యాప్తంగా 3.18 లక్షల మరణాలు పోగాకు ఉత్పత్తుల అలవాటు కారణ క్యాన్సర్‌తో జరిగాయని తేలింది. పురుషుల్లో 25 శాతం క్యాన్సర్ మరణాలు నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో జరగడం మరియు 25 శాతం క్యాన్సర్ మహిళా మరణాలు రొమ్ము, నోటి క్యాన్సర్‌తో జరుగుతున్నాయి. పొగాకు వాడకంతో 14 రకాల క్యాన్సర్‌లు రావడం గమనించారు. దీనికి తోడుగా ఆల్కహాల్ సేవనం, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ఆహారలేమి, పోషకాహారలోపం, అసురక్షిత లైంగిక సంబంధాలు, గాలి కాలుష్యం లాంటి కారణాలతో క్యాన్సర్ వ్యాధి రావచ్చనే కనీస అవగాహన కలిగి ఉండాలి.

క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా రోగ నిర్ధారణ చేయడం కష్టం అవుతున్నది. ఒక వేళ ముందుగా వ్యాధి నిర్ధారణ జరిగితే, చాలా సందర్భాలలో వైద్యంతో నయం చేసే అవకాశం ఉంటుంది. క్యాన్సర్ వ్యాధి లక్షణాలుగా విరోచనాలు, దగ్గు, చర్మంపై మచ్చలు ఏర్పడడం, ఉమ్మితో రక్తం పడడం, రక్తహీనత, రొమ్ములో గడ్డలు, మూత్ర సంబంధ మార్పులు, మలంలో రక్తం పడడం, బీజాలలో గడ్డలు లాంటివి గుర్తించబడతాయి. ఇండియాలో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిత్తులు, జీర్ణకోశ మరియు పెద్ద ప్రేగు క్యాన్సర్‌లు మాత్రమే దాదాపు 50 శాతం కనిపిస్తాయి.

క్యాన్సర్ వ్యాధి చికిత్సలో ఇమ్యూనోథెరపీ, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ మార్పిడి, శస్త్రచికిత్స, ప్రిసిషన్ మెడిసిన్ లాంటి విధానాలు వాడతారు. శరీర బరువు నియంత్రణ, మంచి పోషకాహార అలవాటు, శారీరక శ్రమ, టీకాలు వేయించుకోవడం, తీవ్రమైన ఎండ పడకుండా జాగ్రత్తలు, పొగాకు ఉత్పత్తులకు అలవాటుకు దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా చెకప్ చేయించుకోవడం, శరీరంలో గడ్డలు కనిపిస్తే వైద్యున్ని సంప్రదించడం వంటి సత్వర జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జాగ్రత్తల వల్ల క్యాన్సర్ వ్యాధి నివారించబడుతుంది. ప్రాణాంతర క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి, క్రమశిక్షణ గల జీవనశైలితో ఆరోగ్యకర సమాజ స్థాపనలో భాగస్వాములం అవుదాం. క్యాన్సర్‌ను సమాజం నుంచి తరిమి కొడదాం.

# రిటైర్డ్ తెలుగు ఎస్ జి టి పర్సా సదాశివరావు ఆకస్మిక మృతికి ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ప్రగాఢ సంతాపం

స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో SGT తెలుగు ఉపాధ్యాయుడిగా అంకిత భావంతో కూడిన విశిష్ట సేవలు అందించి గత సంవత్సరం పదవీ విరమణ పొందిన సోదరుడు పర్సా సదాశివరావు కారులో ప్రయాణిస్తూ ఈరోజు బోనకల్ వద్ద కారు అదుపు తప్పి చెట్లలోకి వెళ్లిన సందర్భంలో గుండెపోటుతో ఈరోజు ఆకస్మిక మరణం చెందడం ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని మద్దెల ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ సదాశివరావు అంకితభావం క్రమశిక్షణ పరోపకారం మంచితనం సేవాతత్పరతను మూర్తీభవించిన మానవతావాది అని వారికి ఆకస్మిక మరణం ఈ సమాజానికి తీరని లోటని అంతేగాక వారు తమ ఇంటి లైన్లోనే నివసించేవారని తరచుగా నాకు కలుస్తూ ఉండేవారని మద్దెల బాధపడ్డారు. తెలంగాణ బాలోత్సవ్ లోస్వర్గీయ సదాశివరావు అందించిన సేవలు చిరస్మరణీయమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ



సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మద్దెల తో బాటు ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి కె స్వరూప భవాని జిల్లా మహిళా అధ్యక్షురాలు తేజ వత్ కమల జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ బి ఎమ్ రత్నాకర్ రాష్ట్ర నాయకులు స్వరూప్ కుమార్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రాంబాబు తదితరులు ఉన్నారు.

MAY HIS SOULE REST IN PEACE

**అశ్రునివాళి తో**
**మద్దెల శివ కుమార్ ఎం ఏ బి ఈ డి**
**సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు**
**కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

# ఎస్సీల వర్గీకరణ బాధ్యత ప్రభుత్వానిదే

## ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్



ఆసిఫాబాద్,జిల్లా ప్రతినిధి, నవంబర్6, ప్రజాపాలన :ఎస్సీల వర్గీకరణను రాష్ట్రంలో అమలుపరిచే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద భారతి మాదిగ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ, ఎస్సిలోన్ 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం అమలుపరిచే ఈ విధంగా వెంటనే చర్యలు చేపట్టాల్సిన విజ్ఞప్తి చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దర్శనాల భారతి మాదిగ ఎస్సీల వర్గీకరణ బిల్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలోని జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పోలీసుల కార్యకర్తల తోపులాటలో భారతి మరణించడం జరిగిందన్నారు. భారతి మాదిగా మరణించి మూడు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నగోసే శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట మహేష్, రేగుంట సాగర్, వడ్లూరి కిరణ్, తిరుసుల్ల ప్రవీణ్, సంతోష్, వెంకటేష్, జగన్, రాంచందర్, మల్లయ్య, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన డి ఇ అశోక్ రెడ్డి



బాలాపూర్ : ప్రజాపాలన :బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ కార్పొరేటర్ రామిడి మాధవి వీర కర్ణ రెడ్డి డివిజన్లోని న్యూ మధుర పూరి కాలనీ నుండి అల్మాస్గూడ కమాన్ వరకు భూగర్భ డ్రైనేజీ పనులను 35 లక్షల వ్యయంతో చేపట్టిన గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల మధ్యలో ఆగి పోవడం జరిగింది. వరద నీటి కాలువ పనులను శుక్రవారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి పర్యవేక్షించారు. భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి అని అడిగి తెలుసుకొని, 80 శాతం పూర్తి చేశామని, మిగతా పని కూడా 20 శాతం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అయితే బండరాళ్లు రావడం వల్ల పనికి ఆటంకం కలుగుతుంది. పనులు పూర్తిచేసి రోడ్లు వేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వరికి మద్దతు ధర రూపాయలు 2500 ఇవ్వాలి



జన్నారం నవంబర్ 6 (ప్రజా పాలన) రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర గా రూపాయలు 2500 ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రేమ పేరుతో కానీ తప్ప వడ్ల పేరుతో కానీ రైతులు పండించిన ధాన్యానికి ఎలాంటి కోతలు విధించకుండా ప్రభుత్వమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి పసి ఉల్లా ఖాన్, నాయకులు అల్లం లచ్చన్న కంఠం శంకర్ ఇంద్రయ్య తుమ్మల రమేష్ నర్సింగరావు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మూర్ఛ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్6,ప్రజాపాలన :రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకుల పై జరుగుతున్న పోలీసుల దాడులు , అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా బీజేపీ యువ మూర్ఛ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సమస్యల పై బీజేపీ పార్టీ పోరాడుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో బీజేపీ నాయకుల పై దాడులు చేయించి, అక్రమ అరెస్టులు చేసి తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఈ దాడులను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. బీజేపీ కార్యాలయం ముందు ఆత్మహత్య యత్నం చేసి శుక్రవారం మరణించిన గంగుల శ్రీనివాస్ మృతి కి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అని డిమాండ్ చేశారు. యువకులు ఎవరు కూడా ఆత్మహత్య యత్నం చేసుకోకుండా కెసిఆర్ నిరంకుశ పాలన పై పోరాడి ఈ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, జియా ఉపాధ్యక్షులు రజనీష్ జైన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపతి మల్లేష్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, మల్యాల శ్రీనివాస్, బోయిని హరి కృష్ణ, సోమ ప్రదీప్ చంద్ర, పల్లె రాకేష్, అమిరిషెట్టి రాజు, బోయిని దేవేందర్, పచ్చ వెంకటేశ్వర్లు, బియ్యల సతీష్ రావు, బల్ల రమేష్, పవన్, కిషోర్, నాగుల రాజన్న, అశోక్ మరియు తతిదరులు పాల్గొన్నారు.

## జలగం ప్రసాదరావు విస్తృత పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, అశ్వారావు పేట మండలం లో, మాజీ మంత్రివర్యులు జలగం ప్రసాదరావు విస్తృత పర్యటన లో భాగంగా నందిపాడు, కుడుములపాడు, గాడ్రాల ,దురదపాడు, రెడ్డిగూడెం తాలూకా శుద్ధ గోతుల గూడెం గ్రామాలలో పర్యటిస్తూ, రైతులతో కరెంటు లైను మరియు మోటార్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ,బాలికలకు ఉచితంగా నర్స్ ట్రైనింగ్ ఇప్పిస్తానని, తానే స్వయంగా జాబులు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారే. ఆదినారాయణ ,జడ్పిటిసి శిన్నంశెట్టి వరలక్ష్మి , విద్యుత్ శాఖ అధికారులు %ణజు%ూణ%ూజు% మరియు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



మర్పల్లి: నవంబర్ 6 ప్రజా పాలన : మండల పరిధిలోని మొక్కజొన్న రైతులు కు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్న రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు మర్పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ సొసైటీ బ్యాంక్ కార్యాలయంలో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి రిబ్బెన కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు గిట్టుబాటు ధర వచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విధించిన మద్దతు ధర 1850 రూపాయలు ఒక క్వింటాలుకు ఇస్తున్నట్లు గుర్తుచేశాడు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం వ్యవసాయ అధికారి వసంత టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామేశ్వర్ గౌరవ నాయకులు ప్రభాకర్ గుప్తా జెడ్ పి టి సి మధుకర్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి గ్రామ సర్పంచులు వ్యవసాయ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## చుంచుపల్లి తండా లో వైకుంఠ దమం, డంపింగ్ యార్డును శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వనమా



భద్రాద్రి కొత్తగూడెం, ప్రజా పాలన నవంబర్ 6 : చుంచుపల్లి గ్రామంలో సుమారు 15 లక్షల వ్యయంతో డంపింగ్ యార్డ్, వైకుంఠధామం పనులకు శంకుస్థాపన చేసిన గౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు.

ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీ వనమా రాఘవేంద్ర రావు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ శ్రీమతి బాదావత్ శాంతి, సర్పంచ్ శ్రీమతి ధనలక్ష్మి, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లు, దిశా కమిటీ సభ్యుడు మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు , టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలోతదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మందమర్రి నవంబర్ 6 ప్రజాపాలన: భారతీయ జనతా పార్టీ ఆద్వర్యలో టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ ను మందమర్రి పాత బస్టాండ్ జాతీయ రహదారి పై దగ్ధం చేసారు .బిజెపి నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర అధ్యక్ష్యుడు బండి సంజయ్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు జిల్లా అధ్యక్ష్యుడు రఘునాథ్ ఆదేశాలతో మందమర్రి పట్టణ అద్యక్ష్యులు మద్ది శంకర్ ఆద్వర్యంలో మందమర్రి పాత బస్టాండ్ జాతీయ రహదారిపై టిఆర్ ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసినట్లుగా మందమర్రి రూరల్ అధ్యక్ష్యుడు పైడిమల్ల నర్సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడం నాయకులను కార్యకర్తలను పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయించడం స్టేషన్లలో నిర్బందించడం పోలీసులతో దాడులు చేయిస్తున్న ముఖ్యమంత్రి హేయమైన చర్యలను ప్రజాస్వామ్య వ్యతిరేక విదానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ చర్యలు మానుకొవాలని లేదంటే రోజుల్లో కెసిఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పి భారతీయ జనతాపార్టీ కి పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిజెపి జిల్లా కార్యదర్శి నప్పిడి నరేష్, నాయకులు డివిదీక్షుతుల, పట్టణ ఉపాధ్యక్ష్యులు అందుగుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిలు సేపూరి లక్ష్మణ్, అల్లం నగేష్, కార్యదర్శిలు హనుమంతు, గడ్డం శ్రీనివాస్, అదితరులు పాల్గొన్నారు

## ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడం సిగ్గుచేటు




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ఫ్రాన్స్ దేశ ప్రధాని పూర్తిగా బాధ్యతారహితంగా ఇస్లాంను కించపరిచే విధంగా ముస్లిముల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని ముస్లిం నాయకులు విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ చౌక్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చిత్రం విగ్రహం రూపం ఇలా ఉంటారు అని లేదని ప్రవక్త మొహమ్మద్ చిత్ర పటాలు తీయడం ముస్లిం మనోభావాలతో అరాచకాలు ఆడటంతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అవివేకులు ఉన్మాదులు ముస్లిం ల మనోభావాలను గాయపరచడం చూస్తూ ఇస్లాం పై బురద చల్లడానికి కుట్రలు పన్నడం సరైనది కాదన్నారు. ఇతర మతాలను దూషించ కూడదని ఖురాన్ చెబుతోందని వారు అన్నారు. ఫ్యాన్స్ లో ఒక టీచర్ మహమ్మద్ ప్రవక్త బొమ్మ గీసి ముస్లిం ల మనోభావాలను దెబ్బ ఈ సార్ అని పేర్కొన్నారు. ఆ టీచర్ హత్యకి గురికావడం అక్కడి ముస్లిం లు కూడా తీవ్రంగా ఖండించారన్నారు. ఫ్యాన్ వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హన్నన్, తన్ను, అబ్దుల్ రెహమాన్, మౌలానా ఏజాజ్, మున్వర్, జావిద్, ఇమ్రాన్, షేక్ సలీం పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ తో సులభంగా రిజిస్ట్రేషన్లు




వలిగొండ ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులు రిజిస్ట్రేషన్ లు సులభంగా చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి పోర్టల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న మద్దెల మైసయ్య గోకారం,మన్నెం వెంకట్ రెడ్డి పులిగిల్ల రైతులకు 1 బి సర్టిఫికెట్ అందజేసి ఆయన మాట్లాడుతూ రైతులు స్లాట్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ సమయం తెలిసిపోతుందని,తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ తొందరగా సులువుగా ముగుస్తుందని అన్నారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మి,వ్యవసాయ అధికారి అంజలీదేవి,వలిగొండ పీఏసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది తడితరులు పాల్గొన్నారు.

## త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి అనూష



ప్రజా పాలన నవంబర్ 6 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన సొసైటీ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించిన అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష త్వరలో ధాన్యం కొనుకోలు కేంద్రాలు ప్రారంభిస్తామని కనుక రైతులు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలుపుటకు %ూజూ% గుంపేన సొసైటీ కార్యాలయం నందు రైతులకు అవగాహన కల్పించారు. మరియు రైతుల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో %ూజూ% చైర్మన్ బోయినపల్లి సుధాకర్ ,రైతు బంధు కోఆర్డినేటర్స్, సొసైటీ డైరెక్టర్స్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బిల్లును వ్యతిరేకించండి

## మండల రైతులకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాణావత్.భీముడు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రజా పాలన నవంబర్ 6: అన్నపురెడ్డి పల్లి మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ అవగాహన కల్పిస్తూ వ్యవసాయ బిల్లుకు వ్యతిరేకించండి అని రైతులు నుండి సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణావత్. భీముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యవసాయ బిల్లును పార్లమెంటులో ఆమోదించిన తీరు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే కాక రైతులు బానిసలుగా మార్చి ,వారి పాలిట మరణశాసనం అవుతుందని ఆ బిల్లును ఆమోదించవద్దని, రాష్ట్రపతి గోవింద్ గారికి పార్లమెంట్లోని 18 ప్రతిపక్ష పార్టీల విజ్ఞప్తి చేసిన విషయం యావత్ భారతావనికి తెలిసిన యదార్థమే. అంతే కాక దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టి అనేక ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోడీ గారి దిష్టిబొమ్మను తగలబెట్టిన విషయం కూడా మనందరికీ తెలియనిది కాదు. భారతీయ వ్యవసాయ మరియు ఆహార రంగాన్ని స్వాధీనం చేసుకోవాలనుకునే తలంపులతో అదాని, రిలయన్స్ ,వాల్మార్ట్, అమెజాన్ ,లాంటి పెద్ద పెద్ద సంస్థలు ఇప్పుడు మొత్తం మార్కెట్లో ఆధిపత్యం ద్వారా ఉచిత టికెట్ నగ్నసత్యం ఎందుకంటే ఇంతకుముందు స్టాకు సేఫ్టీ రైతులకు మాత్రమే ఉండేది కానీ ఇప్పుడు కంపెనీలు కూడా అప్రమత్తం నిల్వ ఉంచుకోవచ్చు వారి ఇష్టానుసారంగా ధరలు నిర్వహించుటకు అవకాశం ఏర్పడుతుంది.

స్వేచ్ఛాయుత మార్కెట్ చట్టం

స్వేచ్ఛాయుత మార్కెట్ పై ప్రభుత్వాలకు అధికారం ఉండదు. మార్కెట్ గేట్ బయట ఎవరైనా స్వేచ్ఛగా కొనుగోలు చేయవచ్చని వారి నుంచి ఎలాంటి రుసుము వసూలు చేసే అధికారం ఎవరికీ ఉండదని ఈ బిల్లులో స్పష్టం చేయబడింది తదనుగుణంగా చెక్ పోస్టులు రద్దవుతాయి. మార్కెట్ యార్డ్ మూతబడుతాయి. మార్కెట్లో కొనేటప్పు డే వ్యాపారులు అనేక రకాలుగా మోసాలు చేయటం అందుకు రైతులు ధర్నా దిగటం, మనం నిత్యం గమనిస్తూనే ఉన్నాం కానీ ఇకపై వ్యాపారులు మోసం చేస్తే చెప్పుకునే దిక్కు ఉండదు నియంత్రిత విపణ ల్లో వారిపై చర్యలు తీసుకునే యంత్రాంగం దేశంలో ప్రైవేటు వ్యాపారస్థులను ప్రభుత్వం ఎలా అదుపు చేయగలుగుతాయి అనేది సమాధానం లేని పెద్ద ప్రశ్న.ప్రస్తుతం వ్యాపారులు పంట కొనేటప్పుడు వాటి విలువ ఒక్క శాతం సొమ్మును వ్యవసాయ మార్కెట్కు చెల్లిస్తున్నారు మార్కెట్ వెలుపల ఖరీదు ఎలాంటి రుసుము చెల్లించాల్సి అవసరం లేనందున రైతు మార్కెట్ లు నామమాత్రంగా మారి ఎలాంటి సంపాదన లేక అనతి కాలంలో అవి మూతపడి, విధిలేని పరిస్థితుల్లో రైతు తన పంట నో ఎంత కో కొంత కు అమ్మవలసి వస్తుంది వస్తుంది.రాష్ట్రంలో 95% సన్న, చిన్న కారు రైతులే. వారికున్న సగటు విస్తీర్ణం 5 ఎకరాలు లోపే .50 శాతం రైతులు మూడు ఎకరాల లోపు వారే .వీరికి పండే పంటలు 15 నుంచి 20 క్వింటాళ్ల లోపే ఉంటాయి .వాటిని సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముకోవడం సాధ్యమయ్యే పనికాదు కష్టాలకోర్చి బయటకు వెళ్లిన ,ఏ ధర దొరుకుతుందో తెలియని పరిస్థితి. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసే వారికి జరిమానా లేక జైలు శిక్ష పడే విధంగా ఈ చట్టంలో నిబంధనలు తీర్ధాలు లేదా కొత్త చట్టమైనా చేయవలసిన అవసరం ఉంది .దేశంలో ఒప్పంద వ్యవసాయం విస్తరిస్తే సేద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లి బడుగు రైతులు కూలీలుగా మారాల్సి వస్తుందన్న భయాలను ఎవరూ తీర్చలేనిది. ఒప్పంద పత్రాలను కంపెనీలు తయారు చేసి రైతులను సంతకాల కే పరిమితం చేస్తాయి. అక్షరాస్యత న్యాయపరమైన పెద్దగా లేని రైతులు లోని అంతర్గత శక్తులను అర్థం చేసుకోలేరు ఆ చేతులను వ్యక్తిగతంగా అమలు చేయటం సాధ్యం కాని పని కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను వ్యవసాయ శాఖ బాధ్యత లేకపోవటం బిల్లులో పెద్ద లోపం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వ్యాపారులు కార్పొరేట్లు ఆదాయాన్ని మాత్రమే పదింతలు చేస్తుందన్నది నగ్నసత్యం ప్రస్తుతం సిమెంట్ కంపెనీలు కార్టల్ గా ఏర్పడి ధరలను నిర్దేశిస్తున్న విధంగా వ్యవసాయ మార్కెట్ కంపెనీలు రేపు రైతులను శాసించే ప్రమాదం నిండుగా ఉండేదని అర్థం ఎవరు విస్మరించరాదని విజ్ఞప్తి.

.నిత్యవసర వస్తువులు సవరణ చట్టం....

దిగుబడులు వచ్చిన సమయంలో పెద్ద కంపెనీలు రైతులు నుంచి కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటాయి. ఆ తర్వాత మార్కెట్లో డిమాండ్ ను నియంత్రిస్తాయి. డిమాండ్ సృష్టించడానికి కొన్ని రోజులు సరుకులు ఆపేసి, క్రమంగా విడుదల చేయవచ్చు. అందువలన ధరలు పెరుగుటకు అనేక అవకాశాలు ఏర్పడతాయి.

మార్కెట్ మొత్తం పెద్ద కంపెనీల చేతుల్లో ఉంటుంది...

బిల్లుపై మేధావుల అభిప్రాయం

రాష్ట్రంలో ఇప్పటికే రైతులు పంటలకు సరైన మద్దతు ధర దక్కటం లేదని అనేక సంస్థలు జరిపిన పరిశీలనలో తేలింది. అదేవిధంగా కార్పొరేట్ సంస్థలు, పెద్ద వ్యాపారులు వారి ప్రాంతాలలో జమీందారులు గా, శక్తి వంతులైన మార్కెట్లను నియంత్రిస్తారు. వ్యవసాయం మార్కెట్లు నిర్వీర్యమైన పోతాయని అనేక మంది వ్యవసాయ రంగం మేధావుల అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ బిల్లు వల్ల మార్కెట్లు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు విడిగా పంటలు అమ్ముకుంటే ధర రాక నష్టపోవడం ఖాయమని వ్యాపారులు మోసాల నుండి రైతులను రక్షించే వ్యవస్థలు ఉండాలని

వ్యవసాయరంగ నిపుణులు

డాక్టర్ శ్రీ జి వి రామాంజనేయులు గారికి కూడా అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది



కేంద్ర మంత్రి రాజీనామా....

ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బిల్లులతో రైతుల కష్టాలు పాలయ్యే అవకాశం ఉందని ఎంతగా చెప్పిన కేంద్రం పరిగణలోకి తీసుకో నందు వల్ల తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చెయ్యడం లోనే వ్యవసాయరంగానికి రైతుకు ఎంతో నష్టం చేసేవిగా ఉన్నాయో విదితం అవుతున్నది.

రైతుకు మేలు జరగాలంటే లాభసాటి ధర ఇస్తే చాలు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి కనీస మద్దతు ధర 22 రకాల కే కాకుండా దేశంలో పండించే అన్ని పంటలు ప్రకటించి తక్కువగా నమోదు అయితే మార్కెట్ జోక్యం చేసుకొని రైతుల నష్టపోకుండా చూడాలి

ఉత్పత్తులను స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేసి ఉత్పత్తుల వారీగా ఆహారశుద్ధి రంగాన్ని ప్రోత్సహించి రైతుల ఒప్పందాల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మధ్యవర్తిగా ఉండాలి రైతులు సొంత కాళ్లపై నిలబడుట కు ఇలాంటి ప్రయత్నాలు మాని వ్యాపారులు పారిశ్రామిక వేత్తలకు మేలు చేకూర్చే నిర్ణయాలతో రైతు కష్టాన్ని పెద్ద వ్యాపార సంస్థలకు పెట్టాలని చూడటం అంతకన్నా ఆత్మ వంచన మరొకటి ఉండదు....వ్యవసాయ అభివృద్ధి పథకాల అమలులో ఎవరి దారి వారిదే అన్నట్లుగా సాగుతోంది గత రెండేళ్ల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా రైతుల ఖాతాలలో సొమ్ము జమ చేసి చేతులు దులుపుకుంటున్నారు అంతమాత్రాన అధిక దిగుబడినిచ్చే వంగడాలు అందవు కూలీల కొరత అధిగమించదు. వ్యవసాయ యంత్రాలు సమకూరవు పంటలకు ధర దక్కదు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి దేశంలో రైతు సంక్షేమం రాష్ట్రానికి ఒక తీరుగా సాగుతుంది కొన్ని రాష్ట్రాలలో పథకాలు రైతులకు అందడం లేదు

అంతేకాక వ్యవసాయ రంగంలో డ్రిప్ కల్చర్ ,పాలీహౌస్, స్ప్రింకులర్, సిస్టమ్ లతోపాటు అనేక రైతు సబ్సిడీ స్కీమ్ రద్దు చేసి రైతు నడ్డి వేయడం జరిగినది దీనికి తోడు పై మూడు బిల్లులు ద్వారా అదాని, రిలయన్స్ ,వాల్-మార్ట్, అమెజాన్ లాంటి పెద్ద సంస్థలకు అందలం ఎక్కించటం రైతును బలహీనపరిచి వారిని రోడ్డు మీదకు ఈడ్చుటకు జరుగుతున్న కపటనాటకము.అందువల్ల పై మూడు బిల్లులతో కొత్త వ్యవస్థలతో రైతులకు ముసుగు దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్నందున చట్టబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని లేదా కొత్త బిల్లును రద్దు చేయాలని కోరుతూ 3కోట్ల సంతకాలతో రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించడం జరిగింది ఈ కార్యాచరణలో భాగంగా అన్నపురెడ్డి పల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ భీముడు ,కార్యకర్తలు కలిసి ప్రతి గ్రామం లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నారు మీరు కూడా మీ వంతుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములై చేపట్టిన కార్యక్రమంలో సహకరించి విజయవంతం చేయాలని మండల ప్రజాలకు, రైతులకు పిలుపునిచ్చారు.

# పేదింటి ఆడ పడుచులకు మేనమామ ముఖ్యమంత్రి కేసీఆర్

మర్పల్లి: నవంబర్ 6 ప్రజా పాలన – పేదింటి నిరుపేద కుటుంబాల ఆడపడుచులకు సొంత మేనమామ లాంటి వారని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు మర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి గర్భంలో శిశువు ఉన్న ప్పటినుండి పెరిగి పెద్దగా అయిన తర్వాత కూడా విద్య పరంగా గానీ ఉపాధి పరంగా గాని రైతులకు రైతు బీమా వంటి పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ఇస్తున్నారని తెలిపారు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లిళ్లు చేయడం ఏమాత్రం సమంజసం కాదని తెలిపారు ఒకవేళ 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు పెళ్లిళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వారికి అవగాహన కల్పించారు ముఖ్యమంత్రి ఇస్తున్న కళ్యాణ్ లక్ష్మి చెక్కు ఒక లక్ష 16 రూపాయలను అందజేస్తున్నట్లు వివరించారు కూతుర్ల పెళ్లిళ్లు చేస్తున్న తోటి మహిళలకు ఈ విషయం చెప్పాల్సిన అవసరం ఉందని వారికి తెలియజేశారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను అర్హులైన మహిళలకు చెక్కులు అందజేసి మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగారపు పద్మమ్మ కు స్థానిక మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ యాదయ్య ఎమ్మెల్యే చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు అనంతరం జడ్పిటిసి మధుకర్



మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం రైతులకు మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ రక్ష అని గుర్తు చేశారు కళ్యాణ లక్ష్మి చెక్కులు షాదీ ముబారక్ మరికొన్ని చెక్కులు పెండింగ్లో ఉన్నాయని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు తదనంతరం వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఇంతవరకు ఏ ప్రభుత్వం రైతులను ఆదుకో లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పార్టీ నాయకులు మధుకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ పసి ఓ దిన్ ఎంపిటిసిలు తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## రాబోయే మూడు రోజుల్లో తగ్గనున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఇది చల్లని గాలిని తెచ్చి, తెలంగాణలో ఉష్ణోగ్రతలు తగ్గేందుకు దారితీస్తుంది' చెప్పారు. రాబోయే 15 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోత్రలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని, నవంబర్ 9 తర్వాత మరోసారి పడిపోతాయని, దీంతో ఉత్తర, వాయువ్య జిల్లాలు మూడు రోజల పాటు ఉష్ణోగ్రతలు తగ్గువగా నమోదవుతాయని చెప్పారు.నవంబర్ పరివర్తన కాలమని, గాలులు వాటి దిశలను మార్చడం, ఉష్ణోగ్రతలు పడిపోవడం అసాధారణ లక్షణాలు కాదన్నారు. హైదరాబాద్లో శుక్రవారం 15.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని, ఇది సాధారణం నుంచి -3.3 డిగ్రీలు తక్కువని, హైదరాబాద్లో 1981లో నవంబర్ నెలలో అత్యల్పంగా 10.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నవంబర్ చివరి వారంలో శీతాకాలం ప్రవేశిస్తుందని అంచనా వేస్తున్నట్లు నాగరత్న వివరించారు. ఇదిలా ఉండగా.. శుక్రవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. నల్గొండ, మలుగు, సిద్దిపేట, వికారాబాద్, నాగర్కర్నూల్, జగిత్యాల, సంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా జల్లులు పడ్డాయి.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు



మధిర, నవంబర్ 6 ప్రజా పాలన :అకాల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ అభయ నాగేంద్ర స్వామి వారి 6వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి గుండే ల సూర్యప్రకాష్ రావు వారి కుటుంబ సభ్యులు కలిసి వల్లి సేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు సమర్పించారుఈ ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామునుంచే నాగేంద్ర స్వామికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు శ్రీమాన్ శేషాచార్యులు గారు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు నిబంధనలు పాటిస్తూ నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కపిలవాయి జగన్మోహన్రావు పాలకమండలి సభ్యులు , అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## మధిర డిప్యూటీ తాసిల్దార్ గా రాజేష్



మధిర, నవంబర్ 6 ప్రజా పాలన మధిర తాసిల్దార్ కార్యాలయంలో గతంలో పని చేసిన డిప్యూటీ తాసిల్దార్ (%ఱ%) ఉపేందర్ బదిలీ అయిన తర్వాత కొద్ది రోజులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వారం రోజుల క్రితం మధిర డిప్యూటీ తాసిల్దార్ గా కే రాజేష్ బాధ్యతలు చేపట్టారు. వారు తిరుమలపాలెం మండలం నుండి బదిలీపై మధిర వచ్చారు.

## మున్సిపాలిటీ సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో విధి వ్యాపారస్తులకు ఉచిత వైద్య శిబిరం

మధిర, నవంబర్ 6 ప్రజా పాలన : మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొండితోక లత ఆధ్వర్యంలో పట్టణంలోని వీధి వ్యాపారస్తులకు శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో డాక్టర్ శ్రీనివాసరావు సమక్షంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. జలుబు, జ్వరం, దగ్గు తదితర ఏ విధమైన లక్షణాలు ఉన్న ఎవరైనా ఉచిత వైద్య శిబిరానికి హాజరు కావచ్చని చైర్ పర్సన్ మొండితోక లత గారు తెలిపారు. ఉచితంగా పరీక్షలు జరిపి మందులను ఇవ్వటం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో గల విధి వ్యాపారస్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి,%తీఱ% రాము తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



మధిర, నవంబర్ 6 ప్రజా పాలన : మొన్న బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్ద ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న శ్రీనివాస్ గారు చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం బిజెపి పార్టీ కార్యకర్తల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. రాష్ట్రం లో అగ్రనాయకులను అక్రమముగా అరెస్టులు చేసి. బీజేపీ కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్. మరియు తెరాస పార్టీ. దీనికి మూల్యం చెలించే రోజు దగ్గరలోనే ఉంది అనే విషయాన్ని గుర్తుపెట్టుకోమని. తెరాస పార్టీని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈరోజు నుండి ప్రతి బీజేపీ కార్యకర్త రాష్ట్ర ప్రబుత్య నిరంకుశ పాలనా అంతం చేసే వరకు నిరంతరము పోరాటం చేస్తూనే ఉంటారు గుర్తు పెట్టుకో కెసిఆర్. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించటం జరిగింది. ఈ కార్యక్రమములో బీజేపీ నాయకులు. పట్టణ అధ్యక్షుడు. పాపట్ల రమేష్. రూరల్ మండల అధ్యక్షుడు గుండా శేఖర్ రెడ్డి. బీజేవైఎం జిల్లా నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు. బీజేపీ జిల్లా నాయకులు. కుంచం కృష్ణారావు కోనా నరసింహారావు. %జప్త% సందీప్. పట్టణ కార్యదర్శి. %దీ% రామకృష్ణ . %ఖ% నాగభూషణం. సాయి. మాధవ. ఖాజామియా. %దీ% నాగభూషణము. %చీ% జయపాల్. నాగేంద్రబాబు.తదితరులు పాల్గున్నారు.

## విజయశాంతి పార్టీ మారరు: మధుయాష్కి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆ పార్టీ నేత మధుయాష్కి వ్యాఖ్యానించారు. వరుస ఓటముల నేపథ్యంలో పార్టీలో ప్రక్షాళన అవసరమని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నేత కుంతియా సరైన నివేదికలు ఇవ్వకపోవడం వల్లే సరైన నిర్ణయాలు జరగలేదని విమర్శించారు. దుబ్బాక ఫలితాల తర్వాత పీసీసీ చీఫ్ మార్పుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మాణికం ఠాగూర్ నివేదిక ఆధారంగానే మార్పు ఉంటుందని మధుయాష్కి పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత విజయశాంతి సేవలను పార్టీ పూర్తి స్థాయిలో వాడుకోలేదని, విజయశాంతి పార్టీ మారరని, సమస్యలుంటే ఠాగూర్ పరిష్కరిస్తారని చెప్పారు. బీజేపీలో పరిస్థితి ఎలా ఉంటుందో తమ కంటే విజయశాంతికే ఎక్కువ తెలుసని మధుయాష్కి పేర్కొన్నారు.

## నువ్వులతో ... ఆరోగ్యం నవ్వంగా!

రుచి కోసమో, శక్తి కోసమో తినే నువ్వుల్లో ఔషధ గుణాలు కూడా ఎక్కువే. ప్రత్యేకించి స్త్రీలకు సంబంధించిన కొన్ని వ్యాధులను మందులతో పనిలేకుండానే నయం చేయగలిగే శక్తి వీటికి ఉంది. కాకపోతే వాటి రంగును బట్టి వాటి ఔషధ విలువల్లో కొంత తేడా ఉంటుంది. నలుపు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉండే నువ్వుల్లో నలుపు రంగు నువ్వులు వైద్యపరంగా ఎక్కువ ప్రామాణికమైనవి. నువ్వుల్ని ఏ రకంగా తీసుకున్నా, 50 గ్రాముల నువ్వుల్లోంచి శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. మెనోపాజ్ తర్వాత ఏర్పడే క్యాల్షియం లోపాలను స్త్రీలు ఇలా పూరించుకోవచ్చు.

మొటిమలకు....

నువ్వుల నూనెకు సమానంగా ఆవు పాలు కలిపి అందులో చిటికెడు పసుపు వేయాలి. ఆ తర్వాత అదంతా పేస్ట్‌గా మారేదాకా వేడిచేయాలి. చల్లారాక ఆ పేస్ట్‌ను పట్టిస్తే, ముఖం మీదున్న మొటిమలు, బొడిపెలు తొలగిపోతాయి.

అతి మూత్రవ్యాధికి....

కొంత మంది స్త్రీలకు అతి మూత్ర వ్యాధి మొదలవుతుంది. ఆ స్థితిలో మందులతో పని లేకుండా, నువ్వుల వినియోగంతోనే ఆ సమస్యను నయం చేసుకోవచ్చు.

125 గ్రాముల నువ్వులకు 60 గ్రాముల గసగసాలు, 60 గ్రాముల వాము కలిపి ఒక మోస్తరుగా వేయించి ఆ తర్వాత మిక్సీలో వేసి చూర్ణం చేసుకుని గాజు పాత్రలో భద్ర పరుచుకోవాలి. అందులోంచి రోజుకు రెండు సార్లు రెండు చెంచాల పొడికి కాస్తంత చిటికెడు మిశ్రి పొడి కలిపి కొద్ది రోజుల పాటు తీసుకుంటే అతి మూత్ర వ్యా?ధి తగ్గుతుంది. కొద్దిరోజుల పాటు రోజూ ఒక చెంచా నువ్వులు చిటి కెడు వాము నమిలి తింటూ ఉన్నా, అతి మూత్రవ్యాధి హరిస్తుంది.

పైల్స్ సమస్యకు....

గర్భిణిగా ఉన్నప్పుడు గానీ, ప్రసవం తర్వాత గానీ కొందరికి పైల్స్ సమస్య మొదలవుతుంది. ఇలాంటి వారు రోజూ రెండు చెంచాల నువ్వుల్ని తినేస్తే సమస్య తొలగిపోతుంది.

రుతుక్రమ దోషాలకు...

బహిష్టు వేళల్లో కొందరికి కడుపు నొప్పి వస్తూ ఉంటుంది. అలాంటి వారు నువ్వుల కషాయంలో కాస్తంత బెల్లం వేసుకుని సేవిస్తే ఆ సమస్య ఉండదు.

నొప్పి మరీ ఎక్కువగా వచ్చేవారు 8 చెంచాల నువ్వుల నూనెలో చిటికెడు మిరియాల పొడి, కాస్తంత బెల్లం వేసి ఆ ద్రావణం సగం అయ్యేదాకా మరిగించాలి. అది గోరువెచ్చగా మారాక, దాన్ని సేవించాలి. రోజుకు రెండు సార్లు సేవించాల్సిన ఈ ద్రావణాన్ని ప్రతిసారీ తాజాగానే తయారు చేసుకోవాలి.

# కొబ్బరి నూనెకు పెరిగిన డిమాండు





కేవలం మనం తలకు వాడే కొబ్బరి నూనె ఇప్పుడు బ్రహ్మాండమైన సంపూర్ణ ఆరోగ్యానికి దివ్యౌషధంగా మారింది. రెండు చెంచాలు కొబ్బరి నూనె తాగితే రోజుల్లోనే మీ ఆరోగ్య సమస్యలు మటుమాయమంటూ వీరమాచనేని రామకృష్ణ ప్రవేశపెట్టిన సరికొత్త ఆరోగ్య ప్రణాళిక ఫలితాల మాటెలా ఉన్నా, కోనసీమకు మాత్రం భలే కలిసొచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఒక ఊపు ఊపుతున్న ఈ నూనె సేవనం.. కోనసీమ కొబ్బరి నూనెకు ఎనలేని డిమాండు తెచ్చిపెట్టింది. అధిక బరువు, మధుమేహం, హైబీపీ వంటి అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి కొబ్బరి నూనె నివారణోపాయంగా మారింది. కేరళ మాదిరిగా కొబ్బరి నూనె వంటకాలూ చేస్తుండడంతో కొబ్బరినూనె విక్రయాలు జోరందుకున్నాయి. అంబాజీపేట కేంద్రం నుంచి స్వచ్ఛమైన కొబ్బరినూనె ఎగుమతులు పెరగడంతో వ్యాపారులకు మంచి ఆదాయాన్నిస్తోంది.

విజయవాడకు చెందిన వీరమాచినేని రామకృష్ణ కొబ్బరి నూనె వినియోగం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యల నివారణ అవుతాయని తేల్చిచెప్పడంతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చాలామంది ఆయన ప్రకటించిన డైట్‌పై దృష్టిసారించారు. దీనిలో భాగంగా కొబ్బరినూనె వినియోగంతోపాటు ఆ నూనెతో చేసిన వంటకాలు తినడం వల్ల రోగాల నుంచి విముక్తి పొందవచ్చునన్న ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకుపోయింది. దాంతో కొబ్బరినూనెకు రోజురోజుకూ డిమాండు పెరుగుతోంది. ఎటువంటి కల్తీ లేకుండా స్వచ్ఛమైన కొబ్బరినూనెను వంటకాల్లో వినియోగించడం లేదా సేవించడంతోపాటు రామకృష్ణారావు చేసిన సూచనల మేరకు ఆరోగ్య నియమాలను పాటిస్తే అనేక రోగాలనుంచి విముక్తి పొందవచ్చని చెబుతున్నారు. దీనిలో భాగంగా అధిక బరువు తగ్గడం, మధుమేహం, హైబీపీ నివారణకు ఈ సూచనలు సత్ఫలితాలనిస్తున్నాయన్న ప్రచారం ఊపం దుకోవడంతో వివిధరకాల రోగగ్రస్తులు పెద్దఎత్తున వీరమాచినేని డైట్ పాటిస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే 17న కాకినాడలో ప్రత్యేక సెమినార్‌ను వీరమాచినేని రామకృష్ణారావు నిర్వహించనున్నారు. కొబ్బరి నూనె సేవి ంచే రోగగ్రస్తులకు అనూహ్యమైన సత్ఫలితాలను సాధిస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతుండడంతో కొబ్బరినూనెకు మార్కెట్‌లో మంచి డిమాండు పెరిగింది. ఇప్పుడు ఎక్కడికక్కడే ఆయిల్ మిల్లుల వద్ద స్వచ్ఛమైన కొబ్బరి నూనె అంటూ బాటిల్స్ పెట్టి విక్రయాలు జోరుగా చేస్తున్నారు. ప్రధానంగా గోదావరి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు ఒక విశిష్ట స్థానం ఉంది. ఈ కేంద్రంగా నిత్యం వందలాది లారీల్లో వివిధరకాల గ్రేడుల్లో కొబ్బరి సరుకు రవాణా సాగుతుంది. అలాగే కొబ్బరినూనె మార్కెట్‌కూడా ప్రసిద్ధిచెందిన మార్కెట్‌గా బాసిల్లుతోంది. ఈ నేపథ్యంలో వైద్యుల సూచనల మేరకు కొబ్బరి నూనె విక్రయాలు జోరుగా పెరుగుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. ఏడు నెలలపాటు నిల్వచేసిన కొబ్బరికాయల కుడకల ద్వారా స్వచ్ఛమైన కొబ్బరినూనెను తయారు చేస్తున్నారు. వందకిలోల కొబ్బరి కొడితే 55నుంచి 60కిలోల వరకు స్వచ్ఛమైన కొబ్బరి నూనె ఉత్పత్తి అవుతుంది. గతంలోకంటే ఇప్పుడు కొబ్బరి నూనెకు ప్రాచుర్యం పెరగడం వల్ల మార్కెట్ ధరల్లో మార్పు కనిపిస్తోంది. గతంలో కిలో కొబ్బరినూనె రూ. 280 ఉండేది. ఇప్పుడు రూ. 320లకు చేరింది.

ఎక్కడికక్కడే కొబ్బరినూనె బాటిల్స్‌ను సిద్ధంచేసి జోరుగా విక్రయిస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతితోపాటు తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌కు కొబ్బరినూనె బాటిల్స్ రవాణా భారీగా సాగుతోంది. ఎందుకు కొనుగోలు చేస్తున్నారని కొందరు వినియోగదారులను ప్రశ్నిస్తే వెయిట్‌లాస్, షుగరు నుంచి విముక్తి పొందేందుకు ఈ ప్రక్రియ కీలకంగా మారి సత్ఫలితాలనిస్తుందని, అందుకే తాము వినియోగిస్తున్నట్టు చెబుతున్నారు. మొత్తంమీద వీరమాచినేని రామకృష్ణ ఆరోగ్యసూత్రాల ప్రభావం కొబ్బరినూనె మార్కెట్‌పై విపరీతమైన ప్రభావం చూపడం పట్ల అటు వ్యాపారులు, ఇటు రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన అమ్మకాలు**

వైద్యుల సూచనలతో వివిధరోగాల బారినపడ్డవారు కొబ్బరినూనె వినియోగంపై పడ్డారు. కొబ్బరినూనెతో వంటకాలతోపాటు తేనీటితో సేవించడం వంటివాటిని వినియోగించడంవల్ల స్వచ్ఛమైన కొబ్బరినూనెకు డిమాండు పెరిగింది. అనేక ప్రాంతాలనుంచి వచ్చినవారు నిల్వచేసిన కొబ్బరిసరుకును నేరుగా కొనుగోలు చేసి ఆడించుకునేందుకు కూడా పట్టుకెళు తున్నారు. విజయవాడ వైద్యులు చేసిన సూచనతో కొబ్బరినూనె వైద్యంపట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు.

గెల్లి సంతోష్, కొబ్బరినూనె వ్యాపారి

**కొబ్బరినూనె వైద్యంతో సత్ఫలితం**

వీరమాచినేని వైద్యవిధానంలో భాగంగా కొబ్బరినూనెతో ద్రవపదార్థాలను సేవించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించింది. రోజుకు 75నుంచి 100గ్రాముల కొబ్బరి నూనెను వివిధరూపాల్లో తీసుకోవడం జరుగుతోంది. వైద్యవిధానంలో తాగునీటితోపాటు కొబ్బరినూనె ప్రాధాన్యత ఎక్కువ. నెలరోజులపాటు ఈ వైద్యం కొనసాగించా. 84 కిలోల బరువునుంచి 76కిలోలకు తగ్గడంతోపాటు కొలెస్ట్రాల్ అదుపులోకి వచ్చింది.

జక్కం వెంకటకృష్ణారావు, అమలాపురం

# నవ్వు ఒక ఇంధనం



వాదనలు, ఘర్షణకు బీజం వేస్తాయి. హాస్యం ఘర్షణను నివారిస్తుంది. శత్రువులుగా మారే పరిస్థితిని అడ్డుకుని వారిని మరింత సన్నిహిత మిత్రులుగా మారుస్తుంది. అందుకే పిల్లల్నించి పెద్దల దాకా ఆ విద్యను అభ్యసించాలి. అప్పుడే జీవితం నవ్వుల నావ అవుతుంది అంటున్నారు నిపుణులు.

ఘర్షణకు తావిచ్చే ఏ మాటైనా ఆ వైపునుంచి చూస్తే నవ్వు తెప్పిస్తుంది. కూతురు పెళ్లి సంబంధం కోసం వెళ్లిన దంపతులిద్దరూ అబ్బాయి ఇంటినుంచి బయటికొచ్చేశారు. ఎంత సేపైనా ఆ విషయమైన తన భార్య ఏమీ మాట్లాడటం లేదు. ఆ విషయాన్ని గమనించిన భర్త "ఏమిటి? నీ మనసులోంచి ఏమాటా బయటికి రావడం లేదు?" అన్నాడు భర్త,. అబ్బాయి అన్ని విధాలా బాగా నచ్చాడండి. కాకపోతే నవ్వినప్పుడు దంతాలు అదోలా బయటికి వచ్చేస్తున్నాయి. అదే నాకు నచ్చలేదు" అంది ఎంతో బరువుగా. ఆ వెంటనే భర్త "ఓ సాధ్వీమణీ! నేను నిన్ను పెళ్లి చేసుకుని ఇంత కాలమయ్యింది. ఏ నాడైనా నేను నవ్వానా చెప్పు. నవ్వినప్పుడు కదా ఆ సమస్య. నవ్వే ఆ అవకాశమే లేకుండా పోతే ఇక సమస్యేముంది?" అన్నాడు. అంత అసహనం ఎటుపోయిందో గానీ, ఒక్కసారిగా పకపకా నవ్వేసింది. ఆమాటకు మరెవరో అయితే విసురుగా మరేదైనా అనేయవచ్చు. అది చిన్నదో పెద్దదో ఒక ఘర్షణకే దారి తీయవచ్చు. ప్రతి సంబంధానికీ ఇలా ఏదో ఒక వంక పెడుతూపోతే ఇక జీవితంలో అమ్మాయికి పెళ్లి కాదు'' అంటూ ఏమైనా అనేయవచ్చు. అలా కాకుండా ఆవలికోణంలోంచి ఒక మాట అనేసి ఆమెను నవ్వించాడు. అప్రధాన మైన వాటి గురించి అంత పట్టించుకోవలసిన అవసరమేమీ లేదని తేల్చేశాడు. వాస్తవానికి దంపతుల మధ్య తలెత్తే చాలా ఘర్షణల వెనుక అతి చిన్న కారణాలే ఉంటాయి. ఆ విషయాన్ని ఆవేశంలో ముంచితే అగ్నిగుండమవుతుంది. చాతుర్యాన్ని జోడిస్తే నవ్వుల జల్లు కురుస్తుంది. ఏమైనా కుటుంబ బంధాలైనా, ఏ ఇతర మానవ సంబంధాలైనా హాయిగా సాగిపోవడంలో హాస్యం పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. హాస్యానికి తావులేని కుటుంబాల్లోనే ఘర్షణలు ఎక్కువగా ఉంటాయి. పలు రకాల సంక్లిష్ట పరిస్థితుల్ని సరళతరం చేయడమే కాకుండా, కొన్ని రకాల మనస్పర్థల్ని దూరం చేయడానికి కూడా హాస్యం గొప్ప ఔషధంలా పనిచేస్తుంది.

మలుపు తిప్పితే చాలు

ఏ మాటకైనా కాస్తంత అతిశయోక్తిని జోడిస్తే అది నవ్వుపుట్టిస్తుంది. గుండెల మీద కుంపటిగా మారబోయే విషయాన్ని గులాబిపూవుగా మార్చేస్తుంది. అటు శారీరకంగా, ఇటు మానసికంగా నవ్వుతో కలిగే లాభాలు అనేకం. వాటిలో

అన్నిటికన్నా ముఖ్యంగా నవ్వు జటిలమైన విషయాల్ని సరళతరం చేస్తుంది. సృజనాత్మకంగా ఆలోచించేందుకు బాగా తోడ్పడుతుంది.

శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గిస్తుంది.

గుండె వేగాన్ని, రక్తపోటును తగ్గించడం ద్వారా ఉపశమనాన్ని కలిగిస్తుంది.

ఇతరులతో నీ అనుబంధాల్ని పెంచి ఒంటరితనం లేకుండా చేస్తుంది.

నవ్వుతున్నప్పుడు ఎండార్ఫిన్ హార్మోన్లు విడుదల అవుతాయి. అవి పెయిన్ కిల్లర్లుగా పనిచేస్తాయి.

హానికారకాల్ని అంతమొందించే లింఫోసైట్స్‌నీ, ఎసిటీహెచ్ లాంటి యాంటీబాడీలను, ఇమ్యూనోగ్లోబలిన్ పరిమాణాల్నీ నవ్వు పెంచుతుంది. శరీరంలో రక్తప్రసరణను, జీర్ణశక్తినీ పెంచుతుంది.

వ్యాధినిరోధక శక్తిని దెబ్బతీసే కార్టిజాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది.

కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతుంది.

హాస్య చతురత కొందరిలో సహజంగానే ఉండవచ్చు. మిగతా వాళ్లు సాధన ద్వారా ఆ నైపుణ్యాన్ని సాధించవచ్చు. మాట్లాడే ప్రతిమాటనూ ముందే సిద్ధం చేసుకుని పెట్టుకుంటారా ఎవరైనా? అప్పటికప్పుడు నోటికి ఏదొస్తే అది మాట్లాడటమే కదా పని? అందుకే వాటిలో కొన్ని వాక్యాలు సజావుగానే ఉన్నా, మరికొన్ని అపశ్రుతులు కూడా రావచ్చు. ఇలా అనేశానేమిటి? అని నాలుక కరుచుకునే సరికే నిమిషాలు గడిచిపోతాయి. ఈలోగా ఎదుటి వారు మనస్తాపానికి గురికావడమూ అయిపోతుంది. విపరీతమైన అంతర్మథనంతో దొర్లిన తప్పు మాటకు 'సారీ' చెప్పే స్థితిలో కూడా ఉండరు. కాకపోతే ఆ మాట ఉద్దేశపూర్వకంగా అన్నదేమీ కాదనే విషయం అక్కడున్న వారందరికీ అర్థమవుతూనే ఉంటుంది. అలాంటి సమయంలో పక్కనున్న వాళ్లు ఆ మాటకు ఆవలి వైపునుండే హాస్యాన్ని వెలికి తీయాలి.

పిల్లల్లో హాస్య చతురత

పసితనం నుంచే హాస్యం ప్రాముఖ్యత గురించి తెలియకపోతే, ఆ తర్వాత ఆ నైపుణ్యాన్ని సాధిపంచడం కొంత కష్టమే అవుతుంది. అందుకే బాల్యంలోనే పిల్లల్లో ఆ బీజాలు నాటాలి. అందుకు అవసరమైన మెలుకువలను కూడా వారికి నేర్పాలి. పిల్లల్లో ఆ తత్వం కొరవడుతున్నప్పుడు....

హాస్య పత్రికల్ని, కార్టూన్స్, కామిక్స్, కామెడీ డివిడిలు వారికి అందుబాటులో ఉంచాలి.

ప్రతి విషయానికీ ఒకవైపు సీరియస్ అంశాలు ఉన్నట్లే, రెండవ వైపున హాస్యకారకమైన అంశాలు కూడా ఉంటాయనే దృక్కోణం పిల్లల్లో పెంచాలి. ఈ విషయం బోధపడటానికి ఆ వివరాలు అందించే కథలు కానీ, కామిక్స్ కానీ వారికి చెప్పాలి. తక్షణమే స్పందించి చతురోక్తులు విసిరే నైపుణ్యాన్ని వారికి అందించాలి. జంతు ప్రదర్శనశాలకు తీసుకెళ్లి కోతుల్లాంటి జంతువుల కొంటె చేష్టల్ని చూపాలి. ప్రతి సన్నివేశంలోనూ, సంఘటనలోనూ దాగి ఉండే హాస్యాన్ని గుర్తించమని చెప్పాలి.

హాస్యరసమైన పాటల్ని పాడించాలి.

పిల్లల టేబుల్స్ మీద కార్టూన్ బొమ్మలను అతికించాలి.

రాత్రి భోజనం సమయంలో ప్రతి ఒక్కరూ ఒక జోక్ చెప్పాలనే నియయం పెట్టాలి. ఏ విషయంలోనైనా వాదన తీవ్రమవుతున్నప్పుడు అందులోని హాస్యాస్పద అంశాల్ని లేవనెత్తే వివేకం వారిలో పెంచాలి. తీవ్రమైన నిశ్శబ్దం ఆవరించినప్పుడు హాస్యంతో దాన్ని ఎలా ఛేదించాలో కథల ద్వారా వారికి నేర్పాలి. బాల్యం నుంచే వారిలో ఈ నైపుణ్యం పెరిగితే పెద్దయ్యాక ఎదురయ్యే పలు సమస్యల్ని వారు అవలీలగా పరిష్కరించుకోగలుగుతారు.

# శక్తి తెలిస్తే ఒత్తిళ్లు మాయం



అవరోధాలు ఎదురవ్వగానే కొందరు అంతులేని మానసిక ఒత్తిడికి గురవుతారు. దానికి కారణం ఆ అవరోధాల్ని అధిగమించడం తమ వల్ల కాదనుకోవడమే. అధిగమించడం అనేది చాలా కష్టమైనదిగా, ఒక్కోసారి అసాధ్యమైనదిగా అనుకోవడం మరో కారణం. అలా కాకుండా ఎంతటి అవరోధాన్నయినా అధిగమించే శక్తి ప్రతి ఒక్కరిలోనూ ఉంటుందని, అప్పటిదాకా నిక్షిప్తంగానే ఉన్నా అవసరం ఏర్పడినప్పుడు అది ప్రత్యక్షమవుతుందని తెలిసినప్పుడు ఒత్తిళ్లన్నీ మాయమై అన్నింటి కీ అతీతంగా విజయపథంలో సాగిపోతారంటున్నారు నిపుణులు.

'మానసిక ఒత్తిడి' ఇది ఎవరూ వినని కొత్త మాటేమీ కాదు. ఈ మాట ప్రతి రోజూ చెవుల్లోనో, మనసులోనో ప్రతిధ్వనించేదే. అత్యధికుల్ని వేధిస్తున్న ఈ మానసిక ఒత్తిడి అసలు మూలాలేమిటి అంటే, ప్రశ్నంత సులువు కాదు సమాధానం చెప్పడం. నిజానికి సమాజానికి ఎన్ని కోణాలు ఉన్నాయో మానసిక ఒత్తిడికి కూడా అన్ని కోణాలున్నాయి. ఒకవేళ స్థూలంగా కాకుండా, సూక్ష్మంగా చెప్పుకోవాల్సి వస్తే మానసిక ఒత్తిళ్లకు రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎదురైన సవాలును ఎదుర్కొనే శక్తి లేకపోవడం ఒక కారణమైతే, ఆ శక్తి తనలో ఉండి కూడా లేదనుకోవడం మరో కారణం. ఆ శక్తి నిజంగానే లేకపోతే లేదనుకోవడం మామూలు విషయమే కావచ్చు. కానీ, శక్తి ఉండి కూడా కొందరు లేదని ఎందుకనుకుంటారు? ఎందుకంటే చాలాసార్లు ఆ శక్తిని వినియోగించే సందర్భం వచ్చే దాకా ఆ శక్తి తనలో ఉన్నట్లు తెలిసే అవకాశం ఉండదు కాబట్టి. అందుకే అంత శక్తి నాలో లేదులే అనుకుని, ఆ సవాలును ఎదుర్కోవడానికి గానీ, ఆ సంక్షోభాన్ని ఛేదించే ప్రయత్నం గానీ చేయరు. అందుకే ఒక అద్భుతమైన విజయాన్ని సాధించిన వారు "అంత శక్తి నాలో ఉందన్న విషయం ఆ విజయం నన్ను వరించేదాకా నాకే తెలియదు'' అంటూ ఉంటారు. ఒకవేళ నిజంగానే అంతటి శక్తి లేకపోతే ఆ తర్వాతైనా ఆ శక్తిని సమకూర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

అఖండతలో అయోమయం

శక్తి అనేది ఎప్పుడూ ఒక ప్రవాహంలా ఉండదు. పిల్ల కాలువల్నీ, చెరువుల్నీ, నదుల్నీ, సముద్రాల్ని సైతం జలమయం చేసే మహా ప్రక్రియ కూడా ఒక్కొక్క వాన చుక్కతోనే కదా మొదలవుతుంది. ఎంతో పెద్ద నదిని దాటే నావే అయినా ఒక్కొక్క అడుగే కదా ముందుకు సాగుతుంది. ఏ నావికుడైనా ఇంత చిన్న నౌకతో ఇంతటి సముద్రాన్ని ఎలా దాటేస్తాననుకుంటే కొంత దూరం వెళ్లి కూడా వెనక్కి తిరిగి వచ్చేస్తారు. దాటేది ఒక మహా సముద్రాన్ని సుమా అనుకున్న మరుక్షణమే ఎవరికైనా దడ పుట్టడం ఖాయం. ఆ వెంటనే తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కావడం ఖాయం. మనం వెళ్లే రహదారిని మైళ్ల కింద, కిలో మీటర్ల కింద, ఫర్లాంగుల కింద విడగొట్టుకున్నట్లే నదిని కొన్ని పాయలు పాయలుగా చూడాలి. అలా కాకుండా అఖండంగా చూస్తే ఏదైనా భయపెడుతుంది. భరించలేని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. ఏ రాతి గుట్టనైనా ఎవరూ ఏకభిగిన అనుకున్న చోటికి తరలించలేరు. దాన్ని ముక్కలు ముక్కలుగా పగుల గొట్టి ఆ తర్వాత కట్టుడు రాయిగానో, కంకర గానో ఇసుక గానో మార్చి తీసుకు వెళతారు. గుట్టను నేల మట్టం చేయడం అన్నది దాన్ని ముక్కలుగా విడగొట్టడం ద్వారా సాధ్యం అవుతుందని గ్రహించినప్పుడు ధైర్యం వస్తుంది.

పరిధి పెరగకపోతే...!

ఇరుక్కుపోయిన భావన కూడా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. పది పుస్తకాలు పట్టే సంచిలో 20 పుస్తకాలు పెట్టాలని వాటన్నిటినీ అందులోకి కుక్కాలని ప్రయత్నిస్తే ఏమవుతుంది? ఆ సంచి పిగిలిపోతుంది.

దానికి లోలోపల గొణుక్కూ ఉండిపోవడం కాదు ఆ పుస్తకాలు అవలీలగా పెట్టే పెద్ద సంచీ ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడింక సంచీ పిగిలిపోయే అవకాశమే ఉండదు. ఒక సమస్యను ఎదుర్కోవడానికి మన వద్దనున్న వ్యూహాలు, ప్రణాళికలు సరిపోవని అనిపించినప్పుడే మనసు ఒత్తిడికి గురవుతుంది. దిగులు, ఆందోళనా మొదలవుతాయి. నిజానికి ఆ స్థితిలో మరిన్ని వ్యూహాలు పన్నడంలో నిమగ్నమవ్వాలి. మరిన్ని పగడ్బందీ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. దాంతో అప్పటిదాకా ఎంతో భారమనిపించినవి అత్యంత తేలికగా అనిపిస్తాయి. మహా సంక్లిష్టమనిపించినవి ఎంతో సరళంగా అనిపిస్తాయి.

కష్టాల భయంతోనే....

అవరోధాలన్నా, కష్టాలన్నా చాలా మందికి ఎక్కడలేని భయం. ఈ భయమే చాలా మందిని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. అయినా ఏ అవరోధాలూ లేని మార్గమేదైనా ఉంటుందా? ఒకవేళ ఏ ఒక్క అవరోధమూ లేని మార్గమేదైనా మీ ముందు ఉంటే అది మిమ్మల్ని ఏ తీరమూ చేర్చదనేది వాస్తవం. ఆ మార్గంలో నడిస్తే అంతిమంగా ఏం మిగులుతుంది? ఎన్ని వేల మైళ్లో నడిచి ఎడారిని చేరుకున్నట్లుగా ఉంటుంది. అవరోధాలు కొందరిని రెండు ముక్కలుగా నరికేస్తాయి. మరికొందరిని అవి జీవితపు శిఖరాగ్రాలుగా చేరుస్తాయి. ముక్కలైపోయిన వాళ్లంతా అవరోధాల్ని విధ్వంసకాలుగా భావించిన వారే. శిఖరాలకు చేరిన వారంతా అవరోధాల్ని గొప్ప అవకాశాలుగా భావించిన వారే. పర్వతారోహణ అనేది పర్వతం చెరికలుగా, పొరలు పొరలుగా ఉంటే సాధ్యమవుతుంది కానీ, పర్వతమంతా నునుపెక్కి ఉంటే జారిపడిపోవడమే కదా మిగిలేది? అవరో?ధం మనల్ని కూలదోస్తుందనుకుంటే ఎవరినైనా అది మనసు విపరీతమైన ఒత్తిడికి గురిచేస్తుంది. అలా కాకుండా అవరోధాలు విజయసోపానాలనుకుంటే, అవరోధాలు అద్భుతమైన స్ఫూర్తిని నింపుతాయి. అనంతమైన శక్తికి ఆలవాలం చేస్తాయి.

# కొబ్బరినీళ్లతో ఆరోగ్యం

సహజంగానే కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక వేసవిలో కొబ్బరి నీళ్లు ఇచ్చే సాంత్వన అంతా ఇంతా కాదు. నిత్యం కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అవేమిటంటే...

చూడటానికి మామూలు నీళ్లలాగే కనిపించే కొబ్బరినీళ్లల్లో ప్రొటీన్లు, కొవ్వు, పిండిపదార్థాలు, డయటరీ ఫైబర్‌లతో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి మినరల్స్ ఉన్నాయి.

విటమిన్-సి, బి6, ఇ, కె, థియామిన్, రిబోఫ్లేవిన్, ఫోలేట్ వంటివి ఉన్నాయి.

కొబ్బరినీళ్లు ఎలక్ట్రొలైట్స్‌గా పనిచేస్తాయి. శరీరంలోని నీటి పరిమాణాన్ని సమతుల్యం చేస్తాయి.

గాస్ట్రోఎంటరైటిస్, వాంతులు, నీళ్లవిరోచనాలను తగ్గిస్తాయి.

కొబ్బరి నీళ్లల్లో యాంటి ఇన్ఫెక్షన్ గుణాలుండడం వల్ల రకరకాల ఇన్ఫెక్షన్లపై బాగా పనిచేస్తాయి.

లేత కొబ్బరిబోండాంలోని నీళ్లు కలరా నిరోధంలో బాగా పనిచేస్తాయి.

రెండు గ్లాసుల కొబ్బరినీళ్లల్లో నాలుగు టీస్పూన్ల నిమ్మరసం వేసి తాగితే ఎంతో మంచిది. ఈ డ్రింకు తాగడం వల్ల శరీరంలోని ఎలక్ట్రొలైట్స్ సమతుల్యమవుతాయి.

ఎక్కువ కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుని పోకుండా నిరోధిస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

కొబ్బరినీళ్లు గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

రక్తపోటును నిరోధిస్తుంది.

కొబ్బరినీళ్లల్లో యాంటాక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి కాలేయంలోని టాక్సిన్లను అరికడతాయి.

పోస్ట్ మెనోపాజల్ సింప్టమ్స్‌ను తగ్గించడంలో కొబ్బరినీళ్లు బాగా పనిచేస్తాయి.

గాయాల తీవ్రతను తగ్గిస్తాయి.

బ్లడ్ షుగర్‌ను బ్యాలెన్స్ చేయడమేగాక రక్తప్రసరణ చక్కగా జరిగేలా చేస్తాయి. కిడ్నీల్లో రాళ్లను కరిగించే లక్షణాలు ఈ నీళ్లలో ఉన్నాయి.



కొబ్బరి నీళ్ల కొవ్వును కరిగించడమేగాక బరువును తగ్గిస్తాయి.



## 'ఆహా' వేదికగా సమంత 'సామ్ జామ్' టాక్ షో..!




అక్కినేని సమంత ఇటీవల 'బిగ్ బాస్' తెలుగు సీజన్ 4కు పార్ట్ టైం హోస్టుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. దసరా స్పెషల్ లో రియాలిటీ షో కి హోస్ట్ గా చేసి సామ్.. ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఈ క్రమంలో ఇప్పుడు ఓ టాక్ షో తో ఫుల్ టైమ్ హోస్ట్ గా రాబోతోంది. సినిమాలు వెబ్ సిరీస్ లతోనే కాకుండా స్పెషల్ టాక్ షోలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న తెలుగు ఓటీటీ 'ఆహా' కోసం సమంత ఓ టాక్ షో చేస్తోంది. "సామ్ జామ్" అనే టాక్ షో కు సమంత హోస్ట్ చేస్తారని 'ఆహా' అధికారికంగా ప్రకటించింది. దీపావళి సందర్భంగా ఈ నెల 13వ తేదీ నుంచి 'సామ్ జామ్' టాక్ షో ప్రసారం కానుందని తెలుస్తోంది. కాగా 'సామ్ జామ్' టాక్ షో లో మెగాస్టార్ చిరంజీవి - అల్లు అర్జున్ - విజయ్ దేవరకొండ - తమన్నా భాటియా - రష్మిక మందన్న - సైనా నెహ్వాల్ వంటి సెలబ్రిటీలతో అక్కినేని సమంత మాట్లాడనుంది. ఈ టాక్ షోకి దర్శకురాలు నందిని రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. హిందీలో బాగా పాపులర్ అయిన 'కాఫీ విత్ కరణ్' షో మాదిరిగా 'సామ్ జామ్' టాక్ షో ఉంటుందని తెలుస్తోంది. ఇందుకోసం ఒక్కో ఎపిసోడ్ కి సమంతకి 40 లక్షల వరకు ఇస్తున్నారట. హీరోయిన్ గా సక్సెస్ అయిన సమంత ఇప్పుడు సక్సెస్ ఫుల్ హోస్ట్ అనిపించుకుంటుందేమో చూడాలి. తాజాగా 'సామ్ జామ్' షో గురించి వివరాలు వెల్లడించిన సామ్ 'ఇది కేవలం టాక్ షో మాత్రమే కాదని.. సమాజంలోని సమస్యల గురించి ప్రశ్నించడం.. టాలెంట్ ను ఎంకరేజ్ చేయడం వంటివి ఇందులో ప్రేక్షకులు చూడవచ్చ'ని తెలిపింది. ఏదేమైనా ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో 'ఆహా' డైరెక్ట్ సినిమాల రిలీజులతో పాటు ఇలాంటి స్పెషల్ షో లతో క్రేజ్ ని పెంచుకుంటోందని చెప్పవచ్చు.

## చైతు సినిమాలో మరో టాలెంటెడ్ హీరోయిన్.?



అక్కినేని కుటుంబం నుంచి వచ్చిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్య "మజిలీ" తో మంచి హిట్ అందుకొని ఇప్పుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో "లవ్ స్టోరీ" అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ చిత్రం లైన్ లో ఉండగానే విలక్షణ దర్శకుడు విక్రమ్ కె కుమార్ తో కూడా ఒక ఆసక్తికర సినిమాను కూడా అనౌన్స్ చేసేసారు. అయితే ఇది వరకే ఈ దర్శకుడు అక్కినేని కుటుంబానికి మరియు అక్కినేని అభిమానులకు మరపురాని చిత్రం "మనం"ను ఇవ్వడం అలాగే యంగ్ హీరో అఖిల్ తో "హలో" అనే మరో ఇంప్రెసింగ్ సినిమా ఇవ్వడంతో చైతు సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి "థ్యాంక్యు" అనే టైటిల్ ను కూడా పెట్టేసారు. అయితే ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ ను కూడా మేకర్స్ ఎంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ హీరోయిన్ ఇప్పటికే విక్రమ్ కె కుమార్ తీసిన గత చిత్రం నాని "గ్యాంగ్ లీడర్" లో నటించి మెప్పించింది. మరి ఈ చిత్రంలో కూడా ఉందో లేదో చూడాలి.

## విలన్ గా మారిన కమెడియన్!



కోలీవుడ్ లో ఫేమస్ కమెడియన్స్ లో వివేక్ ఒకరు. ఒకానొక సమయంలో దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల సినిమాల్లో కూడా వివేక్ కనిపించేవారు. ఈమధ్య కాస్త ఈయన ప్రభావం తగ్గింది. కమెడియన్ గానే కాకుండా హీరోగా కూడా తన అదృష్టంను పరీక్షించుకున్న వివేక్ ఈసారి తన అదృష్టంను మరోలా పరీక్షించుకోబోతున్నాడా అంటూ ఈ ఫొటోను చూస్తుంటే అనిపిస్తుంది. చూడగానే నవ్వు తెప్పించే వివేక్ ఈ ఫొటోలో మాత్రం చాలా రఫ్ లుక్ లో కనిపిస్తున్నాడు. వివేక్ ప్రతి సినిమాను కూడా రెగ్యులర్ గెటప్ తోనే చేస్తూ ఉంటాడు. కాని ఈసారి విభిన్నమైన గెటప్ లో కనిపించడంతో అంతా కూడా ఈసారి వివేక్ విలన్ పాత్రలో నటించబోతున్నాడా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్టార్ హీరో అజిత్ లుక్ లో వివేక్ కనిపించి అందరిని ఆశ్చర్య పర్చాడు. ఈ లుక్ హీరోగా చేయబోతున్న సినిమాలోనిదా లేదంటే విలన్ గా చేయబోతున్న సినిమాలోనిదా అంటూ ఆయన అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమయంలో వివేక్ అభిమానులు హీరోగా చూడాలని ఆశపడుతున్నారు. కాని అసలు విషయం ఏంటీ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతం వివేక్ లుక్ విషయమై నెట్టింట చర్చ జరుగుతోంది. వివేక్ ను మొత్తానికి కొత్తగా చూడటం పట్ల అంతా కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సౌత్ సినిమాలపై పూజా హెగ్డే సంచలన కామెంట్స్..!



అన్నం పెట్టిన చేతులనే నరికినట్టు అనే సామెత పలు సందర్భాల్లో వినే ఉంటాము. అంటే ఎక్కడైతే లబ్ది పొందామో చివరికి వారిపైనే నిందలు మోపడం అనమాట. ఇప్పుడు సరిగ్గా అలాగే ఉంది. స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే వ్యవహారం. అనతి కాలంలోనే మన దక్షిణాదిలో స్టార్ హీరోయిన్ స్టేటస్ ను ఈమె సంపాదించుకుంది. అందులో మన తెలుగు సినిమా పాత్ర కూడా ఎంతగానో ఉంది. అలాగే ఇప్పుడు ప్రభాస్ తో చేస్తున్న "రాధే శ్యామ్"తో ఇంతకు ముందు బాలీవుడ్ సినిమాలు చేసినా సరే రాని గుర్తింపు మళ్ళీ మన దక్షిణాది సినిమా వల్లే వచ్చినట్లయ్యింది. కానీ లేటెస్ట్ గా ఆవెం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మన సౌత్ ఇండియన్ సినిమాపై చేసిన కామెంట్స్ పెద్ద రచ్చనే సోషల్ మీడియాలో రేపుతున్నాయి. సౌత్ ఇండియన్ సినిమా వాళ్ళు అంతా నావెల్(నడుము) మత్తులో ఉంటారని నవ్వుతూనే చెప్పింది. కానీ ఈ విషయం ఆమె ఏదో సిల్లీ గానే చెప్పేశా అనుకున్న వ్యవహారం మాత్రం కాస్త సీరియస్ గా తీసుకోవాల్సిందే. ముఖ్యంగా ఈ కామెంట్స్ విన్న మన తెలుగు ఆడియెన్స్ అయితే కాస్త గట్టిగానే రిప్లై ఇస్తున్నారు. అసలు సౌత్ ఇండియన్ సినిమా నుంచే స్టార్డం ను తెచ్చుకొని ఇప్పుడు ఇలా అంటుందా అని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అయితే ఇప్పుడు పూజాకు కొన్ని ప్రశ్నలు కూడా ఉన్నాయి. మరి అంతలా మత్తు ఉంటే తాను మాత్రం ఎందుకు చూపించాలి అలా చూపించకుండా మన దగ్గర ఉన్న స్టార్ హీరోయిన్స్ ఎంత మంది లేరు? అలాంటప్పుడు పూజా తన అవకాశాలను వదులుకోవచ్చుగా? అంటే తనకి ఇష్టం లేకుండానే నటించిందా? అలా అయితే ఇప్పుడు ఈ కామెంట్స్ చెయ్యడం సరైనదేనా? ఇలాంటి వాటికి పూజా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 60 ఏళ్ళ వయసులో రెస్ట్ లేకుండా వర్క్ చేస్తున్న సీనియర్ స్టార్ హీరో..!



టాలీవుడ్ సీనియర్ హీరోలలో ఒకరైన 'కింగ్' అక్కినేని నాగార్జున 60 ఏళ్ళ వయసులో కూడా కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నారు. వైవిధ్యమైన చిత్రాలు విలక్షమైన పాత్రల్లో నటిస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన నాగ్.. కోవిడ్ నేపథ్యంలో అందరికంటే ముందు షూటింగ్ లో పాల్గొన్న స్టార్ హీరోగా నిలిచాడు. కరోనా కారణంగా నిలిచిపోయిన సినిమాలను తిరిగి స్టార్ట్ చేయడానికి స్టార్ హీరోలందరూ భయపడుతున్న సమయంలో.. కింగ్ నాగార్జున డేరింగ్ గా సెట్స్ లో అడుగుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఒకవైపు సినిమా షూటింగ్ మరోవైపు టెలివిజన్ షో షూట్ అంటూ కరోనా డేస్ లో కూడా రెస్ట్ లేకుండా వర్క్ చేస్తున్నాడు నాగ్. ప్రస్తుతం నాగార్జున నటిస్తున్న 'వైల్డ్ డాగ్' షూటింగ్ ని హిమాలయాల్లోని మనాలి ప్రాంతంలో 21 రోజుల పాటు చిత్రీకరించారు. రోహతంగ్ కనుమ ప్రాంతంలో 13వేల అడుగుల ఎత్తులో ఉండే ప్రదేశంలో జరిగే షూటింగ్ లో పాల్గొన్న నాగ్.. మరోవైపు 'బిగ్ బాస్' తెలుగు సీజన్-3 రియాలిటీ షో లో కూడా పాల్గొంటూ వచ్చాడు. వీకెండ్స్ లో జరిగే షో కోసం హైదరాబాద్ కి స్పెషల్ ఛాపర్ లో వచ్చి మళ్ళీ తిరిగి వెళ్లి చిత్రీకరణ పూర్తి చేశాడు. తాజాగా 'వైల్డ్ డాగ్' లో తన పార్ట్ షూటింగ్ మొత్తం కంప్లీట్ అయినట్లు నాగార్జున వెల్లడించారు. కాగా నాగార్జున ఈ వారాంతం 'బిగ్ బాస్' షో కి హోస్ట్ గా చేసి వెంటనే షూటింగ్ నిమిత్తం ముంబై కి వెళ్లనున్నాడని తెలుస్తోంది. నాగార్జున చాలా గ్యాప్ తర్వాత 'బ్రహ్మాస్త్ర' అనే బాలీవుడ్ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. రణబీర్ కపూర్ - అమితాబ్ బచ్చన్ - అలియా భట్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ సినిమాలో నాగ్ ఆర్కియాలజిస్టు పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇది వరకే కొన్ని రోజులు 'బ్రహ్మాస్త్ర' షూటింగ్ చేసిన నాగార్జున.. ఇప్పుడు మళ్ళీ షూటింగ్ కోసం ముంబై వెళ్లనున్నారు. నాగార్జున ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా నిర్విరామంగా వర్క్ చేస్తుండటం గ్రేట్ అనే చెప్పాలి. మిగతా స్టార్ హీరోలు కూడా అక్కినేని నాగార్జున ను ఫాలో అయితే టాలీవుడ్ లో చాలా సినిమాలు త్వరగా కంప్లీట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## త్వరలోనే ఓల్డ్ బబ్లీ లుక్ లోకి మారతానంటున్న మహానటి..!



'నేను శైలజ' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన కీర్తి సురేష్.. 'మహానటి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. సావిత్రి బయోపిక్ లో ఆమె నటనకు గాను జాతీయ పురస్కారం కూడా వచ్చింది. అయితే అప్పుడు బొద్దుగా ముద్దుగా ఉండే కీర్తి సురేష్ ఈ మధ్య సన్నగా పీలగా కనిపిస్తోంది. ఇటీవల కీర్తి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్న ఫొటోలకి నెటిజన్ బక్క చిక్కిపోయావంటూ కామెంట్స్ పెడుతున్నారు. కీర్తి లుక్ మారిన తర్వాత ఆమె నటించిన సినిమాలు ఓటీటీలలో రిలీజ్ అయ్యాయి. ఈ రెండు సినిమాలు నెగెటివ్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. కీర్తి లుక్స్ పై కామెంట్స్ వచ్చేలా చేసాయి. 'పెంగ్విన్?' మరియు 'మిస్? ఇండియా' చిత్రాల రిజల్ట్ ఎలా ఉన్న కీర్తి నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. కానీ లుక్స్ పై మాత్రం ఆడియెన్స్ పెదవి విరుస్తున్నారు. కాగా సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'సర్కారు వారి పాట' చిత్రంలో కీర్తి సురేష్ కథానాయికగా ఎంపికైన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరిలో సేత పైకి తీసుకెళ్లడానికి సన్నాహకాలు చేస్తున్నారు. అయితే ఇప్పుడు కీర్తి లుక్స్ చూసిన ఫ్యాన్స్ మహేష్ పక్కన సెట్ అవుతుందా లేదా అని ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. ముఖంలో కళ తప్పిపోయిన మహానటి.. సినిమా స్టార్ట్ అయ్యేలోపు కాస్త బరువు పెరిగి పాత లుక్? లోకి వస్తే బాగుంటుందని మహేష్ అభిమానులు సోషమ్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే కీర్తి సురేష్ కూడా మళ్ళీ ఓల్డ్ లుక్ లోకి రావాలని ఆలోచిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఇటీవల కీర్తి నిర్వహించిన ట్విట్టర్ చిట్ చాట్ లో ఓ నెటిజన్ 'మేము మళ్ళీ పాత బబ్లీ కీర్తి ని ఎప్పుడు చూస్తాం?' అని ప్రశ్నగా.. 'కమింగ్ సూన్' అని రిప్లై ఇచ్చింది. అలానే 'సర్కారు వారి పాట' సినిమాలో తాను చెయ్యబోయే రోల్ విషయంలో చాలా ఎగ్జైట్ గా ఉన్నానని.. తన పాత్రకు డబ్బింగ్ కూడా చెప్పుకుంటానని పేర్కొంది. ఇదిలా ఉండగా కీర్తి ప్రధాన పాత్రలో నటించిన 'గుడ్? లక్? సఖి' రిలీజ్ కి రెడీగా ఉంది. నితిన్ సరసన నటిస్తున్న 'రంగ్? దే' మూవీ సెట్స్ పై ఉంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989